తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం 17-03-2024 పేజీల్-12



# కంటోన్మెంట్ బరిలో లాస్య సోదరి

## పోటీలో ఉంటానని వెల్లడించిన నందిత

హైదరాబాద్,మార్చి16: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఇక్కడ యువ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. దీంతో 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గానికి మే13 వ తేదీన పోలింగ్

మిగతా 3లో..



# కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ ఎంపి పసునూరి దయాకర్

హైదరాబాద్,మార్చి16: పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకి ఇప్పటికే కీలక నేతలు రాజీనామా చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు ఒక్కక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇదే కోవలో బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి హై కమాండ్‌కు పంపించారు. శనివారం నాడు ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. పసునూరికి కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ నేత మహేష్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ... గత 23 ఏళ్ల నుంచి ఉద్యమంలో కార్యకర్తగా

మిగతా 3లో..

# ఇల్లు లేని పేదలకు నాలుగు కోట్ల ఇళ్లు కట్టించాం

ఉజ్వల గ్యాస్ పథకంలో ఉచితంగా గ్యాస్

రైతులకు ప్రతీ ఏటా మూడు విడతలుగా ఆర్థిక సహాయం

రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ వెల్లడి



హైదరాబాద్,మార్చి16: ముషీరాబాద్ లో రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా "లబ్ధిదారుల సమవృద్ధి %--% మోడీ గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో గాంధీ నగర్ లో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి దారులను ఇంటింటికీ వెళ్లి కలుస్తూ 'మోడీ గ్యారెంటీ' గురించి వివరించారు. ఈ నేపథ్యంలో లక్ష్మణ్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పనులు, సాధించిన విజయాలతో పాటు పలు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు, యువత మరియు పేద వర్గాల అందరి కోసం పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, ఆ పథకాల ద్వారా లబ్ధి పొందిన కోట్లాది మంది ప్రజలు ఈ దేశం లో ఉన్నారన్నారు. వారందరినీ ఈ ఎన్నికల దృష్ట్యా ప్రత్యక్షంగా కలిసి ఈ పథకాల ద్వారా వారి జీవన సరళిలో ఏ మేరకు మార్పు వచ్చిందని, ఏ రకంగా వారు శ్వశక్తులు అయ్యారో తెలుసుకునే కార్యక్రమంలో

మిగతా 3లో..



# ముగిసిన బండి సంజయ్ యాత్ర

కరీంనగర్,మార్చి16:

బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర ముగిసింది. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని 44 మండలాలు, 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు యాత్ర కొనసాగింది. యాత్ర చివరి రోజున బెజ్జంకి, తిమ్మాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమాయానికి ప్రజాహిత యాత్రను ముగించారు సంజయ్. 2024 ఫిబ్రవరి 10వ తేదీన కొండగట్టు అంజన్నకు పూజలు చేసి మేడిపల్లి నుంచి ప్రజాహిత యాత్రను సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజలకు ఏం చేశారో వివరించేందుకే ఈ యాత్రను బండి సంజయ్ చేపట్టారు. కాగా ప్రస్తుతం కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సంజయ్ ఉన్నారు.

# యాదగిరిగుట్ట ఇవోగా అడిషనల్ కలెక్టర్

## అదనపు బాధ్యతలు స్వీకరించిన భాస్కరావు

యాదగిరిగుట్ట ,మార్చి16:
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావుని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయగా శనివారం రోజున ఆయన బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఆయనను డిప్యుటేషన్ పైన ఈవోగా నియమించారు.

మిగతా 2లో..



# కరీంనగర్ ప్రతిమలో భారీగా నగదు

## తనిఖీల్లో రూ. 6.67 కోట్లను స్వాధీనం

## ఆ డబ్బు వినోద్‌దే అంటూ ఆది శ్రీనివాస్ ఆరోపణ

కరీంనగర్,మార్చి16: కరీంనగర్‌లో భారీగా నగదు పట్టుబడింది. పట్టణంలోని ప్రతిమ హోటల్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు.. రూ. 6.67 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేశామని ఏసీపీ నరేందర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొమ్మును కోర్టులో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. బీఅర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లు రాష్ట్రంలో అవినీతి అక్రమాలు భారీగా జరిగాయని ఆరోపించారు. కరీంనగర్ ప్రతిమ మల్టీప్లెక్స్ లో దొరికిన రూ. 6 కోట్ల 67 లక్షల డబ్బు ఎవరివని ప్రశ్నించారు.




కేసీఅర్ అత్యంత సన్నిహితుడు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ దే ప్రతిమ హోటల్ అని చెప్పారు. ఆర్టీసీ స్థలంను లీజుకు తీసుకుని ప్రతిమ మల్టీప్లెక్సీ కట్టారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే విచ్చల విడిగా డబ్బుల పంపిణీ చేసేందుకు బీఅర్ఎస్ నేతలు ప్లాన్ చేశారని ఆరోపించారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న డబ్బులతో మళ్ళీ ఎంపీ ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం కేసీఅర్ కుటుంబంకి కామధేనుగా మారిందన్నారు. కవిత అరెస్ట్ ఓ డ్రామా అని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల కోసమే బీజెపీ, బీఅర్ఎస్ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఅర్ఎస్ ఒక్కటే అని ప్రజలు అనుకుంటున్నారని బీజెపీ నేతలే గతంలో ఎన్నోసార్లు చెప్పారన్నారు. బీజెపీ, బీఅర్ఎస్ ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మరని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ ఎంపీ స్థానాలు వస్తాయని చెప్పారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు కస్టడీ

మేయిన్ పేజీ తరువాయి..

అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరించారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిళ్ళై ఉన్నారు. అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని.... రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. అప్‌కు 100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీపేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా.. 7 రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. కనీసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే.. వారం రోజుల కస్టడీకి మాత్రమే జస్టిస్ నాగపాల్ అనుమతించడం జరిగింది. కాగా.. శుక్రవారం నాడు కవిత ఇంటిపై ఐటీ, ఈడీ జాయింట్ సోదాలు నిర్వహించిన అనంతరం.. కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరుపరిచారు. కస్టడీ ఇవ్వాలని ఈడీ కోరగా పైవిధంగా కోర్టు తీర్పును



వెలువరించింది. ఇదిలా ఉంటే.. తనపై చర్యలు తీసుకో వద్దన్న కవిత పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం నాడు విచారణకు రానుంది. దీంతో అత్యున్నత న్యాయస్థానంలో ఎలాంటి తీర్పు వస్తుందనే దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. మ-రోవైపు.. ఇప్పటికే పలుమార్లు కవితను విచారించిన ఈడీ అధికారులు.. ఈ కస్టడీలో ఏమేం అడగబోతున్నారు..? ఎలాంటి సమాచారం రాబడుతారు..? అని బీఆర్ఎస్‌లో ఒకింత టెన్షన్ మొదలైంది. కస్టడీ తర్వాత ఏం జరగ బోతోంది..? అంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కవిత సోదరుడు కేటీఆర్ ఢిల్లీలోనే ఉన్నారు. న్యాయ నిపుణులతో చర్చించి.. దీనిపై ఎలా ముందుకెళ్లాలని సమాలోచనలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి ఎదుట ఈడీ అధికారులు హాజరుపరిచారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న అధికారులు.. రాత్రి సమయంలో ఢిల్లీ తరలించారు. రాత్రంతా ఈడీ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న కవితను.. శనివారం ఉదయం 11 గంటల సమయంలో.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో.. జస్టిస్ ఎంకే నాగ్ పాల్ బెంచ్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు కోర్టు ప్రాంగణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. లిక్కర్ కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవితకు ఉదయం ఈడీ కార్యాలయంలో వైద్య పరీక్షలు చేశారు. శుక్రవాం మధ్యాహ్నం హైదరాబాద్ లోని కవిత నివాసంలో మొదట ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. కవిత నివాసానికి చేరకుని కొంతసేపు సోదాలు చేసి ఆమెను విచారించింది. అనంతరం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆమెను అరెస్టు చేశారు. భారీ భద్రత నడుమ కవితను ఢీల్లీలోని ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు. అయితే తనపై తప్పుడు కేసు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈడీ తనను చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిందని చెప్పారు. అక్రమ అరెస్టుపై న్యాయ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. లిక్కరు కేసు ఒక కట్టుకథ అన్నారు. భారీ భద్రత నమడుమ ఈడీ అధికారులు ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆమె మీడియాతో అన్నారు.మ-రోవైపు కవిత తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు వినిపించనుండగా.. ఈడీ తరపున స్పెషల్ పీపీ ఎస్‌కే మట్టా, ఈడీ స్పెషల్ కౌన్సిల్ జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించనున్నారు. ఇక కవితకు మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కోర్టుకు వచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ శుక్రవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రంతా ఈడీ కార్యాలయంలోనే ఉన్న ఆమెకు శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యుల బృందం ఈడీ కార్యాలయానికి చేరుకుని కవితకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అక్కడి నుంచి వైద్యుల బృందం వెళ్లిపోయింది. తర్వాత కవితను ఈడీ అధికారులు రౌస్ ఎవెన్యూ కోర్టుకు తరలించారు. కవితను విచారించేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరనున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ ద్వారా బినామీ పేర్లతో అక్రమార్జన చేశారని ఆమెపై అభియోగాలు. అయితే, ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించి అరెస్ట్ చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అటు, ఈడీ కార్యాలయం, రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రాంగణంలో కేంద్ర బలగాలు, పోలీసులు భారీగా మోహరించారు. ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ శ్రేణులు సైతం భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఆందోళనకర వాతావరణం నెలకొంది.

# తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్ ఎన్నికలు

మేయిన్ పేజీ తరువాయి..

మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది.లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో తెలంగాణ నుంచి ఒక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని ఎన్నికల కమిషన్ వివరించింది.

## పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న

# కేసీఆర్

మేయిన్ పేజీ తరువాయి..

సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస,



కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందిని మోదీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ది పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోదీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేడ్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు. తెలంగాణను మన దేశంలో 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా పిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ అలాంటి రాష్ట్రాన్ని దశాబ్దాలుగా అబద్ధాలు, దోపిడీల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణను ఎప్పటికీ అభివృద్ధి చేయలేదని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన నినాదాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా ఇచ్చింది కానీ పేదల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంది కానీ, ఈ ప్రజల పరిస్థితులు బాగుపడ్డాయా అని అడిగారు. మోదీకి పూర్తి మెజారిటీ ఇచ్చి సేవ చేసే అవకాశం ఇచ్చినప్పుడే దేశంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. బీజేపీ మెజారిటీ సీట్లు గెలిస్తే కాంగ్రెస్ కు వణుకువస్తుందని విమర్శించారు. రెండు పార్టీలు తెలంగాణను ధ్వంసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ 2జీ స్కాం చేస్తే పాల్పడితే బీఆర్ఎస్ ఇరిగేషన్, భూ దందాలు చేసిందన్నారు. తెలంగాణలోను కమలం వికసించాలని మోదీ కోరారు. 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. తమ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డికె అరుణ, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు.

## అరుణ్ గోయల్ రాజీనామా నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం

మేయిన్ పేజీ తరువాయి..

కమిషనర్ రాజీవ్ కుమార్ శనివారం తెలిపారు. శనివారం లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించిన రాజీవ్ కుమార్.. "అరుణ్ గోయెల్ చాలా విశిష్టమైన సభ్యుడు అని, ఆయన వైదొలగడానికి వ్యక్తిగత కారణాలు ఉంటే గౌరవించాలి" అని అన్నారు. అరుణ్ గోయెల్ మార్చి 9న ఎన్నికల కమిషనర్ పదవికి రాజీనామా చేశారు. పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి అరుణ్ గోయల్ పదవీకాలం 2027లో ముగియనుంది. గోయల్ రాజీనామా తర్వాత, మార్చి 14న జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఎన్నికల కమిషనర్‌లుగా నియమితులయ్యారు. జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధు, 1988-బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (%ఞూూ%) అధికారులు. ఇద్దరూ వరుసగా కేరళ, ఉత్తరాఖండ్ కేడర్‌లకు చెందినవారు. శనివారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26న రెండో దశ, మే 7న మూడో దశ, మే 13న నాలుగో దశ, మే 20న ఐదో దశ, మే 25న ఆరో దశ, జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. .

## లిక్కర్ స్కామ్‌లో కవితకు మరో షాక్

మేయిన్ పేజీ తరువాయి..

సడన్‌గా అరెస్ట్ చేయడం.. రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా ఈడీ కస్టడీకి ఇవ్వడం.. ఈ వరుస షాకులతో సతమతమవుతున్న కవితకు ఇది మరో ట్విస్ట్ ఇచ్చింది. కవిత భర్త అనిల్ , కవిత పీఆర్వో రాజేష్‌తో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసింది. సోమవారం నాడు వీరంతా విచారణకు హాజరు కావాల్సిందేనని నోటీసుల్లో ఈడీ ఆదేశించింది. ఇప్పటికే ఈ ఐదుగురికి సంబంధించిన ఫోన్లను ఈడీ అధికారులు సీజ్ చేశారు. విచారణకు వెళ్తే పరిస్థితేంటి..? అని నోటీసులు అందుకున్న కవిత భర్త కంగారు పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే కస్టడీ రిపోర్టులో.. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారుల్లో కవిత ఒకరని.. స్కామ్‌లో కవిత కుట్రదారు, లబ్దిదారు అని ఈడీ తేల్చేసింది. దీంతో ఈ పరిస్థితుల్లో కవిత భర్త విచారణకు వెళ్తే ఎలా ఉంటుంది..? అని న్యాయ నిపుణులతో చర్చించే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫోన్లు సీజ్ చేసిన ఈడీ కీలక సమాచారమే సేకరించిందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. ఢిల్లీ వేదికగా చెల్లి కోసం న్యాయ పోరాటం చేసేందుకు మాజీ మంత్రి కేటీఆర్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం అనిల్ కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఈ టైమ్‌లోనే ఇలా కవిత భర్తకు నోటీసులు రావడంతో గులాబీ పార్టీలో గుబులు మొదలైంది. అనిల్‌ను వరుసగా రెండ్రోజులపాటు ఈడీ అధికారులు విచారణ చేస్తారని.. అరెస్ట్ కూడా చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రచారం గట్టిగానే జరుగుతోంది.

## యాదగిరిగుట్ట ఇవోగా అడిషనల్ కలెక్టర్

మొదటిపేజీ తరువాయి..

యాదగిరిగుట్ట ఆలయానికి మొదటిసారిగా అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారి నియామకం కావడం విశేషం. యాదాద్రి ఆలయంపైన భాస్కరరావుకు పూర్తిస్థాయి అవగాహన ఉండడంతో ప్రభుత్వం ఆయన నియమించింది. అంతకుముందు ఉన్న ఈవో రామకృష్ణ రావు పై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఇటీవల సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు యాదగిరిగుట్ట పర్యటనలో భాగంగా రామకృష్ణ ప్రొటోకాల్ పాటించలేదన్న ఆరోపణలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆయన్ను బదిలీ చేసింది.



# కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ ఎంపి
# పసునూరి దయాకర్

మొదటిపేజీ తరువాయి..

పని చేశానని తెలిపారు. రాను రాను ఉద్యమంలో మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తోందని.. అందుకే ఆకర్షితుడనయ్యానని చెప్పారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 30 ఏళ్ల నుంచి తనకు మిత్రుడని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని తెలిపారు. బీఆర్ఎస్‌లో 13 ఏళ్ల నుంచి ఉన్నానని చెప్పారు. కేసీఆర్ ఉద్యమంతో సంబంధం లేని కడియం శ్రీహరి కూతురుకు ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ఎంపీగా తనకు ప్రోటోకాల్ ఇవ్వలేదని అన్నారు. అందరూ ఎంపీలకు ప్రోటోకాల్ ఇచ్చి తనను మాత్రం అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సమాచారం లేకుండా పార్టీ మీటింగ్‌లు పెట్టారని మండిపడ్డారు. తనపై వివక్ష చూపించారని చెప్పారు. వరంగల్‌లో ఏ కార్యక్రమాలకు పోవాలన్న తాను అనుమతి తీసుకోవాలా? అని నిలదీశారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ గల కార్యకర్తగా పనిచేస్తానని పసునూరి దయాకర్ అన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి రాజకీయ ప్రతినిధులు, అధికారులు నడుచుకోవాలి

**– ప్రతి ఒక్కరూ భయపడకుండా ధైర్యంగా తన ఓటును వినియోగించే విధంగా అన్ని చర్యలు**

**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి టౌన్: మార్చి 16(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలను వనపర్తి జిల్లాలో అత్యంత నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కోరారు. శనివారం మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ద్వారా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఐ.డి.ఒ.సి. లోని రూమ్ నెంబర్ 31లో మీడియా సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల సన్నద్ధత పై మీడియా ద్వారా వివరించారు. ఇటీవలి నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలను వనపర్తి జిల్లాలో ప్రతి ఒక్కరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని, అదేవిధమైన సహకారం పార్లమెంట్ ఎన్నికల్లో ఇవ్వాలని సూచించారు. ఏప్రిల్ 18న తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని నామినేషన్లు ఏప్రిల్ 25 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29 న ఉంటుందని మే, 13న సోమవారం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 296 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులకు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు మంచినీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ లు, చక్రాల కుర్చీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ భయపడకుండా ధైర్యంగా తన ఓటును వినియోగించే విధంగా అన్ని చర్యలు పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కండబలం, ధనం, ప్రలోభాలు, వస్తు పంపిణీ, తప్పుడు వార్తల ప్రచారం వంటి వాటిని సమర్తవంతంగా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కోడ్ వనపర్తి జిల్లాలో ఇప్పటికే అమలులో ఉందని నేటి నుండి పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున అందుకు సంబంధించిన మోడల్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి రాజకీయ ప్రతినిధులు, అధికారులు నడుచుకోవాలని, ఎవరైనా కోడ్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశాన్ని కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల కొరకు 1950 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు సి విజిల్ యాప్, కే.వై.సి. యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ప్రజల కొరకు ఏర్పాటు చేయగా ప్రజాప్రతినిధులు తమ ప్రచారానికి సంబంధించి సువిదా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎప్పటికప్పుడు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని ప్రతి అంశాన్ని డేగ కళ్ళతో చూస్తుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 272653 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 135367 ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 137282, ఇతరులు 4 ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ చివరి తేదీ వరకు ఈ అవకశం ఉంటుందన్నారు. మే, 13న జరిగే పార్లమెంట్ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రధాని నరేంద్ర మోడీకి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను అందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ

వనపర్తి టౌన్, మార్చి 16 (ప్రజా జ్యోతి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహించిన విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతితో కలిసి శివుని ప్రతిమతో కూడిన జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ తో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సభకు చాలా పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారని పోలింగ్ తేదీ వరకు ఇలాగే గట్టిగా కష్టపడి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడిగా పోతుగంటి భరత్ ప్రసాద్ ను పార్లమెంటుకు పంపించాలని నాగర్ కర్నూల్ భవిష్యత్తును నేను చూసుకుంటానని పేర్కొనడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ బరిలో లాస్య సోదరి

మొదటిపేజీ తరువాయి..

జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో లాస్యనందిత బీఆర్ఎస్ నుంచి పోటీచేసి గెలుపొందగా.. బీజేపీ నుంచి శ్రీ గణేష్, కాంగ్రెస్ నుంచి గద్దర్ కుమార్తె వెన్నెల పోటీ చేశారు. ప్రస్తుతం కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుండటంతో ఎవరు పోటీలో ఉంటారనే చర్చ నెలకొంది. కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత సోదరి నివేదిత పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజే ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. దీంతో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత పోటీలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. కంటోన్మెంట్ నుంచి తన పోటీపై దివంగత నేత సాయన్న కుమార్తె నివేదిత స్పందించారు. తనతండ్రి సాయన్నకు మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు తన సోదరి లాస్య నందితను గెలిపించారని, దురదృష్టవశాత్తు తన సోదరి ప్రమాదంలో మృతిచెందారని నివేదిత తెలిపారు. స్థానిక నాయకత్వం కంటోన్మెంట్ బరిలో ఉండాలని కోరుకుంటు న్నారని.. వాళ్లందరి మద్దతుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. రోవైపు బీజేపీ, కాంగ్రెస్ పోటీపై క్లారిటీ రాలేదు. ఒకవేళ పోటీచేస్తే బీజేపీ తరపున గత ఎన్నికల్లో పోటీచేసిన శ్రీగణేష్‌కు టికెట్ ఇస్తుందా... వేరే అభ్యర్థిని పోటీకి నిలుపుతుందా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ సైతం గద్దర్ కుమార్తెకు మళ్లీ టికెట్ ఇస్తుందా లేదా అనేదానిపై డైలమా కొనసాగుతోంది.

## ఇల్లు లేని పేదలకు నాలుగు కోట్ల
# ఇళ్లు కట్టించాం

మొదటిపేజీ తరువాయి..

భాగంగా ముషీరాబాద్ లో ప్రారంభించడం జరిగిందని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'దాదాపు 20 కి పైగా లబ్ధి దారులను నేరుగా కలిసాము.. ఉజ్వల గ్యాస్ పథకంలో ఉచితంగా గ్యాస్ పొందుతున్న వాళ్ళు ఉన్నారు.. వ్యవసాయం చేసే వారికి ప్రతీ ఏటా మూడు విడతలుగా ఆర్థిక సహాయం వస్తుంది.. దేశ వ్యాప్తంగా దాదాపు 54 లక్షల వీధి వ్యాపారులు చేసే వారికి ఆర్థిక సహాయం చేసి కాబులి వాళ్ల వడ్డీ బెడద లేకుండా చేశాము.. మొదటి విడుతగా పదివేలు, రెండో విదూతగా ఇరవై వేలు, మూడో విడతగా యాభై వేలు నామ మాత్రపు వడ్డీతో అందించాం.. ఇల్లు లేని పేదలకు నాలుగు కోట్ల ఇళ్లు కట్టించాము.. 12 కోట్ల మందికి టాయిలెట్స్ కట్టించాం.. పది కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నాం.. దాదాపు 30 లక్షల కుటుంబాలకు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా కుల వృత్తులకు ఆధునిక శిక్షణ మరియు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుంది.. మత్స్యకారుల కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనతో 50 శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం ఇస్తున్నాము.. ఇలాంటి అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది.. మిగతా పార్టీల మాదిరిగా ఊచితాలు గ్యారెంటీ అని చెప్పకుండా.. వారికి వనరులు కల్పించి స్వంతగా వ్యాపారాలు చేసి సంపాదించే అవకాశం కల్పించాము.. దేశ వ్యాప్తంగా ఇచ్చిన ముద్రా లోన్లల్లో 70 శాతం మహిళలకు ఇచ్చాము.. మహిళలకు కూడా అన్ని రంగాల్లో పెద్ద పీట వేశారు మన మోడీ గారు.. ప్రపంచంలో కేవలం 5 శాతం మహిళా పైలెట్లు ఉంటే.. మన దేశంలో 17 శాతం మహిళా పైలెట్స్ ఉన్నారు.. యుద్ధ విమానాల నడిపించే స్థాయికి మన దేశ మహిళలు ఎదిగారు అంటే అది మోడీ కల్పించిన మహిళా సాధికారతే కారణం.. ఈ లబ్ధి దారులను నేరుగా కలిసి వారిని మోడీ సహకరిచమని అడిగే కార్యక్రమం ఇక్కడ ప్రారంభించాము.. ఈ కార్యక్రమంలో భాగంగా రాంనగర్, గాంధీ నగర్, కవాడిగూడా డివిజన్లలో లబ్ధి దారులు మోడీకి ధన్యవాదాలు తెలిపారు.. ఏమంతా మోడీ కుటుంబ సభ్యులమే అంటూ వారు ప్రకటిస్తున్నారు.. విపక్ష నేతలు మోడీ కి కుటుంబం లేదంటుంటే.. దేశ ప్రజలంతా మేము మోడీ కుటుంబం అని ముందుకు వస్తున్నారు.. 85 శాతం ప్రజానికానికి ప్రభుత్వం లో భాగస్వామ్యం లేదని వారికి మేలు జరగటం లేదని అంటున్నారు.. 60 సంవత్సారాలు దేశాన్ని పాలించిన మీరా దానికి బాధ్యులు.. రాహుల్ గాంధీ గారూ ఏ శాతం లో ఉంటారో వారే నిర్ణయించుకోవాలి.. 85 శాతంలో వచ్చే వర్గాల నుండి మోడీ గారు మొదటి ప్రధాని అయ్యారు.. ఇవ్వాళ ఆది వాసి మహిళను రాష్ట్రపతి చేశారు.. మహిళకు మరుగుదొడ్లు నిర్మించారు.. నేటి బచావో కార్యక్రమంలో పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు చేశారు.. ఈ రకంగా మోడీ పని చేస్తుంటే రాహుల్ గాంధీ మొసలి కన్నీరు కారుస్తున్నారు.. గత పదేళ్ళలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి మోడీ చేశారు..' అని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.



## సి విజిల్ యాప్ లేదా ఎన్నికల కమిషన్ నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు

### - ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మార్చి 16(ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడిన తర్వాత రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్, డి.జి.పి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల నిర్వహణ పై దిశా నిర్దేశం చేసి అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి గురుతర బాధ్యతను వివరించారు. ప్రతి నోడల్ అధికారి తమ బృందాలను సిద్ధం చేసుకోవాలని ఈ రోజు నుండి ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వెలియన్స్ టీమ్ లు తమ బాధ్యతలు పకడ్బందీగా నిర్వర్తించాలని ఆదేశించారు. సి విజిల్ యాప్ ద్వారా లేదా ఎన్నికల కమిషన్ నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో లైసెన్స్ పొందిన ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కొత్త వాటికి అనుమతులు ఉండవని, ఇప్పటికే ఉన్నవాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నోటిఫికేషన్ విడుదల కావడానికి నెల రోజుల సమయం ఉందని ఈ లోపల అన్ని ఎన్నికల నియమాలు బాగా చదువుకొని నిబంధనలకు అనుగుణంగా నే తమ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన 24, 48, 72 గంటల్లో చేపట్టాల్సిన అన్ని చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఎక్కడైనా రాజకీయ ప్రకటనలు గోడ రాతలు ఉంటే సున్నం వేసి చేరిపెయాలని పోస్టర్లు, ఫోటోలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు, ప్రింటింగ్ ప్రెస్ వారికి సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన




నియమావళి పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బలిజపల్లి-జంగమయ్యపల్లి జంట గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి గిరమ్మ

**- ఆమెతోపాటు పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు వార్డు సభ్యులు**
**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి**

వనపర్తి టౌన్, మార్చి 16(ప్రజా జ్యోతి):
పెద్దమందడి మండలం బలిజపల్లి– జంగమయ్యపల్లి జంట గ్రామాల ఎంపీటీసీ సభ్యురాలు గిరమ్మ తో పాటు పలువురు వార్డు సభ్యులూ శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి



ఎంపీటీసీ గా గెలుపొందానే తప్ప తనకు ఎప్పుడు ఎలాంటి గౌరవం దక్కలేదని నేడు కాంగ్రెస్ పార్టీ నిరుపేదల అభివృద్ధికై పాటుపడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న తీరుకు ఆకర్షితురాలునై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పోలికే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, మాజీఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గంధం రాజశేఖర్, మధుసూదన్ గౌడ్, బీరం రాజశేఖర్ రెడ్డి, నాయకులు లక్కాకుల సతీష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో ఆరుగ్యారంటీల అమలు

**జగదేవపూర్, మార్చి 16(ప్రజాజ్యోతి):**
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని, ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని కాంగ్రెస్



యూత్ సీనియర్ నాయకులు స్వామి పేర్కొన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి దశల వారిగా అమలు చేసి ప్రజా పాలన సాగించారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లో ఆరు గ్యారంటీ లను అమలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాల అందించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షగా మారాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు దారి చేరుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని ఆర గ్యారెంటీల పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసి ప్రయాణం, ఆరోగ్యశ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, మాహ లక్ష్మి ఇలాంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరిట అవినీతి జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ ఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# విద్య కావాలి ఉపాధి

**మర్కూక్ మార్చి 16(ప్రజాజ్యోతి )**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ లో శనివారం పాఠశాల స్ఫూర్తి ప్రదాత లయన్ జి ఆర్ సూర్య రాజు తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్



ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జి. ఆర్ సూర్య రాజు మాట్లాడుతూ టెక్నికల్ విద్య చదువు కోవాలని పాలిటెక్నిక్, ఐటిఐ లాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి వాటిని చదువుకుంటే త్వరగా ఉద్యోగం సంపాదించవచ్చని లేదా స్వంతంగా వ్యాపారం చేసుకోవచ్చని, గౌరవం గా, ఉన్నతంగా బ్రతుకవచ్చని తెలిపారు. సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ విద్య అనే ఆయుధం తొ పేదరికాన్ని తొలగించవచ్చు కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత చదువులు చదవాలని మంచి, పేరు తీసుకురావాలని ఉద్యగ, వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పది %నూరా% పొందడానికి కృషి చేయాలని కోరారు. క్లాస్ టీచర్స్ యం. రమణారావు ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువు ద్వారానే విద్యార్థులు అభివృద్ధి చెందివచ్చని, మంచి స్థితికి చేరుకోవాలని కోరుకున్నారు. లయన్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ తీసుకున్నారు. ఆర్ ఆర్ కాలనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా మేడం గారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్, భూజాత, పద్మా రెడ్డి విధ్యాధర్ రెడ్డి , రమేష్ , సంతోష, రజినీ, సిద్దయ్య గారలు కృష్ణ , భ్రమరాంబ మేడం , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. లయన్ సూర్య రాజు పాఠశాల మధ్యాహ్న భోజన పథకం కొరకు వంట పాత్రలు కొనడానికి 20వేలు విరాళం అందించారు. పాఠశాల స్కావేంజర్ లక్ష్మి కి నెల వేతనం అందించారు.

# ఎలక్షన్ కమిషన్ నిబంధనలను పాటించాలి

### ప్రారంభంకాని ప్రభుత్వ పనులను ప్రారంభించరాదు
### జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి ఎం. మనుచౌదరి

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**
ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికలు 2024 షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. మనుచౌదరి జిల్లా అదనపు కలెక్టర్ మరియు దుబ్బాక ఏఆర్ఓ గరిమ అగ్రవాల్ తో కలిసి కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు . సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభా ఎన్నికల 2024 కు సంబంధించి శనివారం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ విడుదల చేసింది.అన్నారు వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది.అన్నారు ఈసీఐ షెడ్యూల్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నాలుగవ పేజ్ లో మే 13న పోలింగ్ మరియు దేశవ్యాప్తంగా జూన్ 4న కౌంటింగ్. జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక మరియు గజ్వేల్ శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 9,61,361 మంది ఓటర్లు ఉన్నారు.అని ఎన్నారై ఓటర్స్ 27, సర్వీస్ ఓటర్లు 452. ఉన్నారని తెలిపారు
మెదక్ లోక్ సభ పరిధిలో జిల్లాలో దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ శాసనసభ నియోజకవర్గాల పరిధి.కరీంనగర్ లోక్ సభ పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గం.భువనగిరి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో జనగామ శాసనసభ పరిధిలోని 4 మండలాలు జిల్లాలో ఉన్నాయి.ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైనందున ఆర్వోలు అందరూ ఈసీఐ గైడ్లైన్స్ ప్రకారం పని చేయాలి. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి పరిధిలో పనిచేయాలి.అన్నారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పిడబ్ల్యుడి, ఉమెన్, సీనియర్ సిటిజన్స్ ఎలక్షన్ కమిషన్ కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను ఎన్నికల్లో కూడా కల్పిస్తామన్నారు ఈవీఎం రాండమైజేషన్, పోలింగ్ పర్సన్స్ రాండమైజేషన్ జిల్లా స్థాయిలో చేస్తామన్నారు. ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ నియామకమై ట్రైనింగ్ కూడా ఇచ్చాము.అని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వెంటనే అమల్లోకి వచ్చింది.అన్నారు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో ఉండే ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటివి డిస్ప్లే లేకుండా 24 గంటల్లో తొలగిస్తామన్నారు .పబ్లిక్ సంబంధించిన ప్రాపర్టీస్ లలో 48 గంటలు, ప్రైవేట్ సంబంధించిన ప్రాపర్టీస్లలో 78 గంటలలో తొలగించాలి. అని ఆదేశించారు ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా డిజిటల్ యాప్స్ ను ఉపయోగిస్తున్నాము.అన్నారు ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణకు




సువిధ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాలి.అన్నారు ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సి విజిల్ యాప్, ట్రైనింగ్, ఈవియం మేనేజ్మెంట్, మ్యాన్ పవర్ తదితరానికి సంబంధించి ఆప్ లు అందుబాటులో ఉన్నాయి.అన్నారు.అనంతరం అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 626 లొకేషన్లు వాటిలో 562 నార్మల్ లొకేషన్ లు, 64 క్రిటికల్ లొకేషన్స్ ఉన్నాయి.అన్నారు ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఎన్నికల కోడ్ నిబంధనలు జరగకుండా పర్యవేక్షించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో 11 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్, 13 ఎస్ఎస్ టి టీంలు, 26 ఎంసిసి టీమ్లు, 103 రూట్ లు, 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు

## రాజీమార్గమే రాజ మార్గం

– జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజని

**హుస్నాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి):** రాజీమార్గమే రాజ మార్గం అని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజని అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో కక్షిదారులతో లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్షిదారులు సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. రాజీ మార్గంలో




వివాదాలు పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సివిల్ కేసులు మాత్రమే ఇందులో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. పట్టింపులకు పోయి కేసులంటు కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలం, ధనం వృధా చేసుకోవద్దని సూచించారు. కోర్టుల చుట్టూ తిరగడం వల్ల కక్షిదారుడితో పాటు కక్షిదారుడి కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. లోక్ అదాలత్ లను ఉపయోగించుకొని సివిల్ కేసులను, పరిష్కరించుకొద్దగ్గ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

## విద్యా రంగ అభివృద్ధికోసం నిధుల మంజూరు

**తొగుట, మార్చి 16(ప్రజాజ్యోతి)** తొగుట మండలము తుక్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 14.3 లక్షలు, తొగుట కస్తూర్బా గాంధీ విద్యాలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం 27 లక్షలు తొగుట రాంపూర్ జూనియర్ కాలేజీ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం 75 లక్షలు అలాగే దుబ్బాక మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రెండు తరగతి గదులు



మరియు ప్రహరీ గోడ నిర్మాణం కోసం 67 .5 లక్షలు బలవంతపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కిచెన్ షెడ్ మరియు ప్రహరీ గోడ నిర్మాణానికై 8.85 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగింది. గతంలో స్వర్గీయ మాజీ మంత్రి ముత్యం రెడ్డి హయాంలో విద్యారంగ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందని, గత పది సంవత్సరాల్లో దుబ్బాక నియోజకవర్గం వెనుకబాటుకు గురైంది ఇప్పుడు ముత్తం రెడ్డి తనయుడు శ్రీనివాస్ రెడ్డి మళ్ళీ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికై పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పాఠశాలలు జూనియర్ కాలేజీలకు మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ కి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## వడ్డేపల్లి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వడ్డేపల్లి రమణ కుమార్తె శ్రీజ ఇటీవల మృతి చెందగా శనివారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి, గూడ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## నిధుల కోసం వేడుకున్నా కనికరించని నేతలు

ఎంపీపీ కాళ్లు మొక్కినా మొండి చేయి

నిధులు ఇవ్వకపోవడమే అవిశ్వాస తీర్మానానికి కారణం

కొండపాక ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక:** కొండపాక మండలంలో నిన్న జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఉమ్మడి కొండపాక మండలానికి చెందిన బీఆర్ఎస్ మెజారిటీ ఎంపీటీసీలు సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరై పార్టీ నేతలకు జలక్ ఇచ్చారు. సర్వ సభ్య సమావేశానికి ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపిడివో తెలిపారు. గతంలో ఆర్డిఓ కు ఎంపీపీ పై అవిశ్వాసం నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్, మంచాల అనసూయ కనక రాములు మాట్లాడుతూ అధికారం ఉందనే అహంకారంతో అప్పటి జిల్లా మంత్రి హరీష్ రావు కొండపాక మండలానికి








నిధులు ఇవ్వకుండా వ్యవహరించారని, మండల నాయకులను, ఎంపిటిసిలను చెప్పు చేతల్లో పెట్టుకోవాలని చూసారని, మండల నేతలపై చిన్న చూపు ప్రదర్శించారని తెలిపారు. మండల పరిషత్లకు నిధులు, విధుల కేటాయింపులో నిర్లక్ష్యంతో ప్రజల్లో ఆదరణ కరువైందన్నారు. మండల ప్రాదేశిక సభ్యులైన ఎంపీటీసీలు అందరూ ఉత్సవ విగ్రహాలమయ్యామని, ప్రస్తుత సిట్టింగ్లు ఎన్నికై పదవీ కాలం పూర్తవుతున్నా.. నిధులు రాక, విధులు లేక నిరాశా నిస్పృహల్లో ఉన్నామని, ఓటేసి గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పలేక ఆవేదనతో ఎంపీపీ పై అవిశ్వాసం నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. నిధులు లేకపోవటంతో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలకు మొహం చూపించలేక పోతున్నామన్నారు. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కాళ్లు మొక్కినా కూడా నిధులు మంజూరు కాక ప్రజలకు సేవ చేయలేక ఎన్నో అవమానాల బారిన పడ్డామని, నిధుల కోసం ఎన్నిసార్లు ఎంపీపీ తో కలిసి మంత్రిని అడిగినా నిధులు ఇవ్వకపోగా పక్షపాత ధోరణితో వ్యవహరించారని, మండల నాయకులకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదని తెలిపారు. నాయకుల ఒంటెద్దు పోకడ వల్ల మండలంలోని చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, మా బాధలను గత ప్రభుత్వం గుర్తించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పదవులు ఉన్నప్పటికీ ఏమీ చేయలేక పోతున్నామని, తాము కళ్లున్నా చూడలేని కబోదులుగా మారామని, కనీసం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్, ఐటీ టవర్ ప్రారంభోత్సవంలో ఎంపీటీసీలను, ప్రజాప్రతినిధులను పిలవకుండా అగౌరవ పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసే అవకాశం లేనప్పుడు, ప్రజలకు అన్యాయం చేసే నేతలు పదవుల్లో ఒక్క క్షణం కూడా ఉండటానికి అర్హత లేదని అందుకే ఎంపీపీ పై అవిశ్వాసం నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వం ఐనా మండల పరిషత్ లకు నిధులు కేటాయించాలని, ఎంపిటిసి లకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ నియామకం

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి బోకె ను అందించారు ఈ సందర్భంగా ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలని కలెక్టర్ నూతన డిఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు.



## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కు నిరసనగా బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా

అణచివేసే ధోరణిని మోడీ ప్రభుత్వం మానుకోవాలి

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపి

తక్షణమే విడుదల చేయాలని డిమాండ్

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టులో తదుపరి తీర్పు వచ్చే వరకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని చెప్పిన ఈడి రాత్రికి రాత్రే కవితను అరెస్టు చేయడం దారుణమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు.



శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇతర రాజకీయ పార్టీలను అణచివేసే ధోరణిని ప్రధాని మోడీ ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ప్రతిపక్షాల నాయకుల పై ఈడి దాడులు చేయిస్తూ ప్రధాని మోడీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లకు బడుల నిర్వహణ బాధ్యతలు

**జగదేవపూర్, మార్చి 16(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు పాఠశాలల నిర్వహణ మహిళ లకు ఇస్తున్నారని విఓఏ నర్రా కనకయ్య అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వివిధ నిర్వహణ బాధ్యతలను మహిళ స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది...దాంట్లో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గం లోని జగదేవపూర్ మండలం ఎమ్ ఎస్ మహిళ సంఘం అధ్యక్షురాలు మావురాపు కావ్య.ను మాందపూర్ %డ% పలుగు గడ్డ పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా నియామకం చేశారు. సందర్భంగా విఓఏ నర్రా కనకయ్య మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సాధికారత, మహిళల బలోపేతమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలలో ముఖ్యపాత్ర స్వయం సహాయక బృందాలదేనన్నారు. తల్లులే కమిటీ సభ్యులుగా ఉంటారని, ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పన, ప్రతి పాఠశాలని మానిటరింగ్ చేయడం, వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలల పున: ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించడంమే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. ఇప్పటి నుంచి పాఠశాల కమిటీకి చైర్మన్గా కావ్య.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గా , వీరితో పాటు ఒక క్లాసుకు ముగ్గురు మెంబర్ల చొప్పున పదిహేను మంది సభ్యులుగా ఉంటారని తెలిపారు.

ప్రభుత్వం మహిళకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యత మహిళలు కు ఇస్తున్నారని అన్నారు. గ్రామాలలో మీరు ఒక గ్రూపుగా ఏర్పడి స్కూల్ యూనిఫామ్స్ కుట్టి మహిళల సత్తా చూయించాలని కోరారు.

## విద్యుత్తు షాక్ తో రైతు మృతి

**చిన్నకోడూర్ ,మార్చి16 (ప్రజా జ్యోతి):** విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మొగల లక్ష్మయ్య (55) శనివారం తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ పెట్టడానికి వెళ్ళగా స్టార్టర్ నడవకపోవడంతో దాని రిపేరు చేస్తుండగా ప్రమాద వర్షాత్ కరెంటు తగిలి రైతు అక్కడికక్కడే నిండు ప్రాణాలు కోల్పోయాడు.మృతుడికి కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.



## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామభక్తిని చాటుకొండి

గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్

**రాయపోల్ మార్చి 16 (ప్రజా జ్యోతి):**
శ్రీరామకోటి భక్త సమాజం వారు నిర్వహిస్తున్న కోటి తలంబ్రాల దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని గోటి తలంబ్రాల ప్యాకెట్లను శనివారంనాడు అందజేశారు గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్



గాడిపల్లి భాస్కర్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచల కల్యాణానికి మన గజ్వేల్ నుండి 150కిలోల గోటి తలంబ్రాలు తీసుకెళ్లడం మనందరి అదృష్టం అన్నారు. వేలాది భక్తులచే వొలిపించి వారికి ఆ రాముని కరుణ కటాక్షాలు కలిగేలా చేస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయమన్నారు. భద్రాచలం మనం వెళ్లలేక పోయిన మనం అందించిన తలంబ్రాలు ఆ రాముని పాదాలకు చేరడం మన పూర్వజన్మ పుణ్యఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుకు శ్రీను, స్వామి, భిక్షపతి, చారి, రాజిరెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

## ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని కలిసిన బబ్బురి రాందాస్ గౌడ్

మర్కూక్ మార్చి 16(ప్రజాజ్యోతి )
తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్



బబ్బురి రాందాస్ గౌడ్ ఈ సందర్భంగా రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మన అందరి ఆత్మీయ నాయకుడు ప్రతాప్ రెడ్డి పేరు మీద తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్చన అభిషేకం నిర్వహించి, రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించడం జరిగిందని, తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం ప్రతాప్ రెడ్డికి ఈరోజు ఇవ్వడం జరిగిందని అన్నారు రాందాస్ గౌడ్ తో పాటు ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సురేష్ నాయక్

**ఎల్లారెడ్డి మార్చి -16(ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తాండకు చెందిన సభావత్ సురేష్ నాయక్ ను ఎల్లారెడ్డి అసెంబ్లీ సోషల్



మీడియా కోఆర్డినేటర్ గా ఎల్లారెడ్డి అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సంపత్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. సురేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడేలా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి సహకరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం సరికాదు

రాయపోల్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ

**రాయపోల్ మార్చి 16 ప్రజా జ్యోతి**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి టిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకే, పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్నందున ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం దారుణమని రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టులకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోడ్డుపైన కూర్చుని నినాదాలు చేస్తూ, రాస్తారోకోలు చేస్తూ ధర్నాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మెల్సీ కవితను కక్షపూరితంగా అరెస్టు చేయించడం జరిగిందని వారు అన్నారు. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇప్ప దయాకర్, ఉప్పరి శ్యామ్, భాగన్నగారి రంగారెడ్డి బబుల్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ మురళి గౌడ్ మాసంపల్లి రాజు గల్వ జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు



# జోరుగా మూడు ముక్కలు

- రోజురోజుకు విస్తరిస్తున్న పేకాట - నిర్మాణుష్య ప్రాంతాలే అడ్డాలు

ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు

## - వారి వద్ద నుంచి నగదు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**ఎల్లారెడ్డి మార్చి- 16(ప్రజా జ్యోతి)**
పేకాట..మద్యం.. ఐపీఎల్ బెట్టింగ్...ఆన్ లైన్ మట్కా, ఆన్ లైన్ పేకాట ఇవన్నీ వ్యసనాలు.. పుర్రెకో బుద్ధి, జిహ్వాకో రుచి అన్నట్లుగా ఒక్కో మనిషికి ఒక్కో వ్యసనం బారిన పడుతుంటారు. వీటి మోజులో పడ్డారంటే జీవితాలు ఛిద్రమవ్వాల్సిందే. సరదాకు ఆడుకునే పేకాట కొందరికి వ్యసనంలా మారుతోంది. జిల్లాలలో కొన్ని మండలం పరిసరాల ప్రాంతాల్లో పేకాట మూడు ముక్కలు, ఆరు రూకలుగా కొనసాగుతోంది. ఎల్లారెడ్డి మండల గ్రామ శివారు ప్రాంతంలో పక్క సమాచారం అందడంతో పోలీసులి వెళ్లి పేకాట ఆడుతున్న స్థావరంపై శనివారం ఎల్లారెడ్డి పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నగదు రూ 5940, 5 ద్విచక్ర వాహనాలు, 5సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు.

**మామిడి తోటలు, పొలాలు..**
పల్లెల్లో జనావాసాలకు దూరంగా ఉండే మామిడి తోటలు, పంట పొలాలలు,అటవీ ప్రాంతంలో వేదికగా చేసుకొని జూదాన్ని కొనసాగిస్తున్నారు. ఎల్లారెడ్డి తో పాటు జిల్లాలో పలు అటవీ ప్రాంతంలో జన సంచారం ఎక్కువగా లేని శివారు ప్రాంతాల్లో పేకాట కోసం ప్రత్యేక శిబిరాలను సైతం ఏర్పాటు



చేసుకొని యథేచ్ఛగా నడిపిస్తున్నట్లు సమాచారం. గ్రామాల శివారులో గల మామిడి తోటల్లో ఎవరికి అనుమానం రాకుండా పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారు. తరుచూ వేదికలను మారుస్తూ అనుమానం రాకుండా వ్యవహరిస్తున్నారు. పేకాట రాయుళ్లకు భోజనం, మందును సైతం అందిస్తున్నారు. సమీప ప్రాంతాల్లో దాబా హెూటళ్లను నిర్వహిస్తున్న వ్యక్తులు ఇందుకు సహకారాలను అందిస్తున్నారు. పట్టణాలు, పల్లెల్లో కలుపుకొని జిల్లాలో పదుల సంఖ్యలో పేకాట స్థావరాలున్నట్లు ప్రచారం ఉంది. పేకాట స్థావరాలకు చేరుకోవడానికి అత్యంత రహస్యంగా వ్యవహరిస్తున్నారు. స్థావరాలకు జూదరులను రప్పించుకోవడానికి కోడ్ భాషను సైతం ఉపయోగిస్తుంటారు.

**- ప్రత్యేక సెంట్రీ ఏర్పాటు..**
పేకాట స్థావరాలకు ఇతరులు ఎవరైనా వస్తే ముంద స్తుగా సమాచారం ఇవ్వడానికి కొందరు నిర్వాహకులు ప్రత్యేక సెంట్రీ వ్యవస్థను నిర్వహిస్తున్నారు. పేకాట స్థావరాల చుట్టు పక్కల ప్రాంతాల్లో రహస్యంగా ఏర్పాటు చేసుకున్న సెంట్రీలు, అనుమానిత వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచుతారు. పోలీసులు గానీ, అనుమానిత వ్యక్తులు గానీ సంచరిస్తే వెంటనే నిర్వాహకులకు సమాచారం అందిస్తారు.

**- మూడు ముక్కలు, రమ్మీ**
జిల్లాలో ప్రదానంగా మూడు ముక్కలు, రమ్మీ ఆటలు ఆడుతుంటారు. తొమ్మిది మందితో కూడిన కెనెస్టా ఆటను ఎక్కువగా నిర్వాహకులు ఆడిస్తున్నారు. జూదరులు డబ్బులు పెట్టే స్థాయిని బట్టి గ్రూపులుగా విభజించి ఆట ఆడిస్తుంటారు. రూ. వెయ్యి నుంచి ప్రారంభించి రూ. 10 వేల వరకు ఆటలను నిర్వహిస్తున్నారు. ఆటను తొమ్మిది మందితో నిర్వహిస్తుంటారు. ఒక్కో ఆటకు రూ. 9 వేల నుంచి రూ. 90 వేల వరకు అవుతుంటాయి. నిర్వాహకులు ఒక్కో ఆటకు రూ. వెయ్యి నుంచి రూ. రెండు వేల వరకు కమిషన్ చొప్పున వసూలు చేస్తున్నారు. ఉద్యోగులు, వ్యాపారులు, యువకులు, ప్రజాప్రతినిధులు ఇలా పలు రంగాలకు చెందిన వ్యక్తులు రోజూ పేకాట ఆడేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు.

**- రోడ్డున పడుతున్న కుటుంబాలు...**
పేకాట కారణంగా పలు కుటుంబాలను రోడ్డున పడుతున్నాయి. మద్య తరగతి కుటుంబాలకు చెందిన వ్యక్తులు పేకాట వ్యసనానికి గురై ఇళ్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరు వ్యక్తులు కేవలం పేకాటనే వృత్తిలాగా ఎంచుకొని ఆడుతున్నారంటే అతిశయోక్తి కాదు. తదితర ప్రాంతాల నుంచి పలువురు పొరుగు ఊళ్లకు వెళ్లి పేకాట ఆడుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి పేకాటను నిర్మూలించాల్సిన అవసరముందని ప్రజలు కోరుతున్నారు.

**పేకాట ఆడితే కఠిన చర్యలు**
**(ఎస్సై బొజ్జ మహేష్ ఎల్లారెడ్డి)**
మాండలంలోని గాని, గ్రామలోలైన ఎక్కడైనా పేకాట ఆడితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవు.ఎవరైనా పేకాట ఆడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని. ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. పోలీసులు పేకాట స్థావరాలపై నిఘాపై పెడతాం.

## వడగండ్ల వానకు రోడ్లపై విరిగిపడ్డ చెట్లను తొలగించిన తాడ్వాయి పోలీస్ బృందం

**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మార్చ్ 16 ( ప్రజా జ్యోతి):-** మండలంలోని పలు గ్రామాల్లో గాలివాన ఉరుముల మెరుపులతో కూడిన వర్షం శనివారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. తాడువాయి నుండి చిట్యాల కు వెళ్తున్న దారిలో ఎక్కడికక్కడే చెట్లు కూలి విద్యుత్ లైన్లు పడిపోవడంతో రోడ్డుకు అంతరాయం కలగడంతో తాడువాయి ఏఎస్ఐ సంజీవులు,పోలీసు బృందం కలిసి దేవైపల్లి గ్రామస్తుడైన శశికాంత్ రెడ్డి జెసిపి సాయంతో రాత్రి చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా , రాకపోకలకు అడ్డుపడిన చెట్టు తొలగించారు. రాకపోకలకు అడ్డుపడిన చెట్లను తొలగించినందుకు తాడువాయి చిట్యాల గ్రామస్తులు పోలీసువారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ సర్పంచ్ సంజీవ్, అంబిర్ శ్యామ్ రావు పాల్గొన్నారు.



## ఘనంగా మరికల్ పాటశాలలో విద్యార్థ్థుచే మాక్ పోలింగ్ నిర్వాహణ







**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 16 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మాక్ పోలింగ్ నిర్వహించారు.సాంఘీక శాస్త్ర ఉపాద్యాయుడు శ్రీ తిరుపతయ్య చారి గారు విద్యార్థులకు వివిధ గుర్తులు కేటాయించి ఎలక్షన్స్ కళ్లకు కట్టినట్లుచూపించారు..ఇందులో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని పోలింగ్లో ఓటుహక్కు ప్రాముఖ్యత అందరూ తెలుసుకునే ప్రయత్నంచేశారు.ఓటింగ్ తరువాత గెలిచిన అభ్యర్థి చే ప్రమాణస్వీకారంచేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ రవికుమార్ మరియు ఉపాద్యాయు లు పాల్గొన్నారు.

## కవిత అక్క అక్రమ అరెస్ట్ నీ ఖండిస్తున్నాము

– వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**ధారూర్ మార్చి 16 (ప్రజా జ్యోతి)** శుక్రవారం రాత్రి భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈడి అరెస్ట్ చేయడం పట్ల ధారూర్ మండలంలో నిరసనలు వెల్లువెత్తాయి.వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి శ్రేణులతో కలిసి ధారూర్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసారు.సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్నప్పుడే ఎలా అరెస్ట్ చేస్తారని ఆయనమండిపడ్డారు, రాజకీయ కుట్రలో భాగంగా కవిత గారిని అరెస్టు చేసారని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి వీడాలని పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేసి,దిష్టిబొమ్మను దహనం చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్,మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంజయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు,మండల సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటయ్య, స్థానిక మాజీ సర్పంచ్ చంద్రమౌళి, పార్టీ సీనియర్ నాయకులు భీమ్ సేన్,నగేష్,రవీందర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి, దేవేందర్, నర్సింహులు,శ్రీను,శివ నందం,రవి,జంగిర్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ తరపున ప్రేమ్ కుమార్ కుటుంబాని ఆదుకుంటాం

– పిఏసిఎస్ చైర్మన్ వై, సత్యనారాయణ రెడ్డి



**ధారూర్ మార్చి 16 (ప్రజా జ్యోతి)** నాగారం గ్రామ అమాలి యూనియన్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ అలియాస్ శ్రీనివాస్ మరణం చాలా బాధాకరం అని ధారూర్ పిఏసిఎస్ చైర్మన్ వై, సత్యనారాయణ రెడ్డి,అన్నారు.గత 15 సంవత్సరాలుగా నాగారం గ్రామంలోని ఫర్టిలైజర్ సెంటర్ దగ్గర మరియు వరి కొనుగోలు కేంద్రం దగ్గర అమలి కూలిగా పనిచేసే వారని మరణం చాలా బాధాకరమని అన్నారు.వరి పొలానికి నీళ్లు పెడుతూ విద్యుత్ షాక్ తో చనిపోయిన విషయం తెలుసుకున్న చైర్మన్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సొసైటీ ఆవరణలో ప్రేమ్ కుమార్ ఫోటోకు నివాళులర్పించి సొసైటీ తరఫున కుటుంబ సభ్యులు ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## కుల గణన నిర్వహణకు ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

– బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్



**బషీరాబాద్ మార్చి 16 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన నిర్వహణకు ఉత్తర్వులు ఇచ్చింది ఇందుకోసం 150 కోట్ల నిధులు విడుదలకు ఆమోదం తెలిపింది ప్రతి ఇంటి కుల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ వివరాలను సేకరిస్తామని పేర్కొంది, రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి అన్ని వర్గాల ప్రజల లెక్కలను సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేయడంపై బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలల్ నర్సింలు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మరియు ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన కానీ ఇటువంటి నిర్ణయాలు తీసుకోలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన జీవో,26 విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సెల్ ఫోన్ రికవరీ బాధితునికి అందజేత

– ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

**ధారూర్ మార్చి 16 (ప్రజా జ్యోతి)** ధారూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ సంశోద్దిన్ సెల్ ఫోన్ మార్కెట్ లో చోరికి గురైనట్లు ఫిర్యాదు అందడంతో సీఇఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని గుర్తించి స్వాధీనం చేసుకొని శనివారం నాడు బాధితునికి సెల్ ఫోన్ ను అందించినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.



## పుల్లూరులో సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ

– కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని గౌరవిస్తుంది



**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 16.** జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెసుల శ్రీకాంత్, చాంద్ బాషా, బోయ ధనుంజయులు, మల్లెపూవు మహేష్, వంశీ,బోయ గోపాల్, వెంకటేశ్వర్లు హాజరై ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బెక్కెసుల శ్రీకాంత్ మాట్లాడుతూ.. సిసి రోడ్డు పాఠశాల పక్క నుంచి మంద నాగన్న ఇంటి దగ్గరికి స్కూల్ వెనకాల దృశ్య.. మంచి పరిసరాల్లో విద్యార్థినీలు విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలనే సంకల్పంతో నేటి బాలలే రేపటి పౌరులని పాఠశాల స్థాయి నుంచి భవిష్యత్తు మారిపోతుందని నాణ్యమైన విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ విషయాలన్నీ పూర్తిస్థాయిలో దృష్టి పెట్టుకొని సిసి రోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని గౌరవిస్తుందని. మరోసారి ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలిపారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ



**పరిగి, మార్చి 16 : (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం పరిగి పట్టణ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ ముందు ఈడి, తర్వాత మోడీ ప్రతిపక్షాలపై కుట్రపూరితంగ అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్షాల పార్టీపై బురద చల్లే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఇటువంటి పనులు మానుకొని అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నాయకులపై కేసులు పెట్టి బురదజల్లే విధంగా కాకుండా ప్రజలపై దృష్టి సారించి ప్రజా సమస్యలపై పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో చల్లగా ఉండాలి

– షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

– బైర్కాన్‌పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

– హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు



**కొత్తూరు మార్చి 16 (ప్రజా జ్యోతి)** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. శనివారం కేశంపేట మండలం లోని బైర్కాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మరియు బ్లాక్ ప్రెసిడెంట్ జగదీశప్ప మండల అధ్యక్షుడు వీరేశం, శ్రీధర్ రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న అతిథులను స్థానికులు ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వేద మంత్రాల మధ్య వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. సమాజంలో ఆధ్యాత్మిక దైవభక్తి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. మనలోని అహం స్వార్థం విడనాడినప్పుడే భగవంతుని సాక్షాత్కారం చేసుకోగలమని సూచించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ఈ నియోజకవర్గ సుఖశాంతులతో వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

# బీజేపీ హయాంలో 'నయా భారత్' ఆవిష్కరణ

– బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చి16(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ హయాంలో 'నయా భారత్' ఆవిష్కృతం అయిందని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలో శనివారం నిర్వహించిన మైహోం భూజావాసుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం అన్ని రంగాలలో ముందంజలో ఉందన్నారు.నాకు ఇప్పటికీ బాగా గుర్తుందని, డిజిటల్ ట్రాన్సక్షన్ పై ఎవరేమి మాట్లాడారో అని చెప్పారు. నిరక్షరాస్యులు అధికంగా ఉండే భారతదేశంలో అది సాధ్యం కాదన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు భారతదేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా డిజిటల్ ట్రాన్సక్షన్స్ చేస్తున్నారని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో స్థిరమైన నిర్ణయాలకు ఇది నిదర్శనమన్నారు.ఏ గ్రామం చూసినా ఎవరి దగ్గర చూసిన స్మార్ట్ ఫోన్ ఉంటుందన్నారు.ఈ స్మార్ట్ ఫోన్ ఉపయోగించి చాలా సులభంగా డిజిటల్ ట్రాన్సక్షన్ చేయగలుగుతున్నారని చెప్పారు.గతంలో వలే ఎక్కడికైనా వెళ్లాలంటే జేబులో డబ్బులు పట్టుకెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ఒక స్మార్ట్ ఫోన్ ఉంటే సరిపోతుందన్నారు.ఇది నయా భారత్‌కు ఉదాహరణ అన్నారు. మన దగ్గర పంతుళ్లు ఇచ్చే ఆశీర్వాదం ప్రపంచంలో మరెక్కడా ఉండదన్నారు.ధైర్య, స్థైర్య,విజయ ఈ ఆశీర్వాదంలోనే ఏదో తెలియని మహత్తు ఉందన్నారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రవి యాదవ్ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద 'క్యూలెస్ట్ స్లీప్ కాన్సర్ట్'




**హైదరాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా భారత దేశ స్లీప్ స్పెషలిస్ట్ సెంచరీ మ్యాట్రెస్, బిగ్ ఎఫ్ఎమ్ ల సంయుక్త ఆధ్వర్యంలో దేశంలోనే అతిపెద్ద 'క్యూలెస్ట్ స్లీప్ కాన్సర్ట్' ఈవెంట్ ను నిర్వహించినట్లు సెంచరీ మ్యాట్రెస్ జీఎం.విజయ్ కుమార్ మిక్కిలినేని, బిగ్ ఎఫ్ఎం సీఓఓ సునీల్ కుమారన్ లు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సౌండ్ స్లీప్ యొక్క ప్రాముఖ్యతను, ప్రజలు వారి నిద్ర సమస్యలను అధిగమించడంలో సహాయ పడేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. స్వరం బ్యాండ్ స్వరాలకు విశ్రాంతిని, నూతనోత్తేజాన్ని పొందినట్లు ఇందులో పాల్గొన్నవారు తమ అనుభూతిని వివరించినట్లు తెలిపారు. స్లీప్ కచేరీకి హాజరైన వారు సరస్సు దగ్గర మృదువైన లైటింగ్, కలలు కనే పొగమంచుతో ఒక నిర్మలమైన వాతావరణాన్ని అనుభూతి చెందినట్లు తెలిపారని చెప్పారు.

# కవిత అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

– పటాన్‌చెరు జాతీయ రహదారిపై నిరసన

– అక్రమ కేసులతో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారు మండి పాటు



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పిలుపు మేరకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా బి అర్ ఎస్ పార్టీ శ్రేణులు పటాన్ చెరు పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా బయలు దేరి జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల అనిచివేయాలన్న దుర్బుద్ధితో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసు నమోదు చేసి, ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, బీజేపీలో చేరితే అన్ని కేసులు మాయమవుతాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే లేని కేసులు నమోదవుతాయని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ కేసులు నమోదైన కరుడుగట్టిన నేరస్తులెందరినో బీజేపీ ప్రభుత్వం వదిలేసిందన్నారు. మర్డర్ కేసులున్న వారు బీజేపీ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారన్నారు.పార్లమెంటు ఎన్నికల ముందు కవితను అరెస్టు చేయడం ద్వారా బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని చూస్తున్నారని, నోటిఫికేషన్ ఇచ్చే ఒక రోజు ముందు అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటని వారు కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కవితను అరెస్టు చేయాలని రాష్ట్ర బీజేపీ నాయకులు చేసిన డిమాండ్‌కు ఈడీ స్పందించడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈడీ, సీబీఐలను బీజేపీ నడుపుతుందా? అవి స్వతంత్ర సంస్థలా? అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు, ఉద్యమాలు కొత్త కాదు అని, తమది పోరాడే గుణం ఉన్న పార్టీ. ఇలాంటి బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. న్యాయ పరంగా పోరాటం చేస్తామని, ప్రజల తరుఫున బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ఎంపీపీ దేవానందం, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఏఎంసి మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అంజయ్య యాదవ్, పరమేష్ యాదవ్, షేక్ హుస్సేన్, నాయికోటి రాజేష్, పాండు, మహమ్మద్ అఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

# కక్షపూరిత రాజకీయాలు మానుకోండి

– ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత కక్షలకు తావులేదు – నిరుపేదల ఆస్తుల ధ్వంసం సరికాదు

– ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి – /పదేళ్ల పాలనలో ఏనాడు పక్షపాతానికి తావివ్వలేదు

– కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలే తప్ప,కాంగ్రెస్ పార్టీలో చేరికల కోసం అక్రమ కేసులు, ఆస్తుల విధ్వంసాలతో ఒత్తిళ్లకు గురి చేయడం కాంగ్రెస్ పార్టీకి చెల్లిందని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారుతున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం మాదారం గ్రామంలో రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల భవనాలను అక్రమంగా నిర్మించారంటూ కూల్చివేసిన సందర్భంగా.. శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందజేస్తానని వారికి ధైర్యం అందించారు. తాత ముత్తాతల నుండి వస్తున్న సొంత స్థలాల్లో జీవనాధారం కోసం దుకాణాల సముదాయాలు నిర్మించుకుంటే.. కక్షపూరితంగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు ఫిర్యాదులు చేసి అక్రమంగా కూల్చి వేయించడం సరికాదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం అత్యంత సహజమని, అధికారులు ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిక్ష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు ముగియకముందే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలను అణిచివేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను అక్రమ కేసులు, ఒత్తిళ్లతో తమ పార్టీలో చేర్చుకోవాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. పోరాటాల చరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కేసులు, జైళ్లు కొత్త కాదని, కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజాక్షేత్రంలోనే ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్,తదితరులు పాల్గొన్నారు..

# కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

– మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కురుమ జెఏసి విజ్ఞప్తి



**హైదరాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** కురుమ, యాదవ కులానికి అన్యాయం చేయొద్దని కురుమ జెఏసి లీగల్ అడ్వైజర్ జక్కుల వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 శాతం ఉన్న కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 16 కార్పొరేషన్లు చేయడం హర్షణీయమని అన్నారు. కురుమలు జనాభా లెక్కల ప్రకారం రెండు అతిపెద్ద సామాజిక వర్గం అయినా కూడా రాజకీయంగా ఎటువంటి సామాజిక న్యాయం జరుగలేదని అన్నారు. కురుమలు బిసి–బి, యాదవులు బిసి–డి కేటగిరిలోకి వస్తారని తెలిపారు. యాదవ, కురుమ కార్పొరేషన్ వలన కురుమ యాదవులకు అన్యాయం జరుగుతుందన్నారు. కురుమలకు, యాదవులకు వేర్వేరుగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి ప్రత్యేక కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించి మల్లన్న, బీరప్ప పోటోలను బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల, కొంగల పాండు, పర్వతాలు, మహేందర్, బండారు శ్రీశైలం, హనుమంతు, సతీష్, శ్రీనాథ్, దయ్యల శ్రీను పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు నేను ఉన్నా అని

# భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్ ప్రతినిధి మార్చ్ 16 ప్రజా జ్యోతి** నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట బోడ రాములు కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కుమారుడు కట్ట సతీష్ 25 సంవత్సరాల యువకుడు మాడుగుల మిత్రుడు పెళ్లికి హాజరై తిరిగి హైదరాబాదు బయలుదేరుతున్న సమయంలో తుర్కయాంజల్ వద్ద మార్చి 14 రాత్రి 10 గంటల 30 నిమిషాలకు యాక్సిడెంట్ అయ్యి తలకు తీవ్రంగా గాయం కావడంతో సాగర్ కాంప్లెక్స్ భృంగి ఆసుపత్రిలో ఐసియు లో వెంటిలేటర్ ద్వారా చికిత్స పొందుతున్నాడు ఈ విషయం వడ్డేపల్లి నవీన్ గౌడ్ ద్వారా తెలుసుకున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈరోజు హాస్పిటల్‌లో పరమర్శించి ఖర్చుల నిమితం 5000 రూపాయలు సహాయం చేసి కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పారు. అధేవిధంగా హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడాడు మంచి చికిత్స చేయమని కోరడం జరిగింది.

# రాజీయే రాజా మార్గం

– చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

– చేవెళ్ల కోర్ట్‌లో ముగిసిన జాతీయ లోక్ అదాలత్

– జాతీయ లోక్ అదాలత్‌లో 2,843 కేసులు పరిస్కారం



**చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి):** రాజీయే రాజ మార్గమని అనవసరమైన పట్టింపులకు పోయి కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగోద్దని కలిసి ఉంటే కలదు సుఖమనే భవనతో వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారం కోసం న్యాయ స్థానం"జాతీయ లోక్ అదాలత్"నిర్వహిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ అన్నారు.శనివారం మార్చి 16 న జాతీయ లోక్ అదాలత్ లో చేవెళ్ల సీనియర్ సివిల్ కోర్టు జూనియర్ సివిల్ కోర్ట్ రెండు బెంచీల ధర్మాసనంలో మొత్తం 2 843 కేసులు పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, అక్రమ మధ్యనిషేధ కేసులు....ఈ మొత్తం కేసులు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ సమక్షంలో పరిష్కరించబడ్డాయి. జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం ద్వారా బాధితుల కేసుల పరిష్కారంతోపాటు ప్రభుత్వానికి 15లక్షల 87వేల 260/– రూపాయలు వివిధ ఛాలన్ ద్వారా చెల్లించారు. లోక్ అదాలత్ నిర్వహణలో సివిల్ ట్రాఫిక్ ఎక్సైజ్ పోలీస్ లు తమ విధులు నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణలో చేవెళ్ళ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎం. చంద్రశేఖర్ లీగల్ ఏర్ కౌన్సిలర్స్ జి. కుమార్ ముక్తర్ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు కుట్రపూరితమైన చర్య

– కెసిఆర్‌ను అధైర్య పరచడానికి మోడీ చేస్తున్న కుట్ర

– బిజెపి రాజకీయ కక్ష్యల కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేస్తుండు

– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

– కవిత అరెస్టును నిరసిస్తూ చేవెళ్లలో ధర్నా






**చేవెళ్ల మార్చి 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు కుట్రపూరితమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులుతో కలిసి హైదరాబాద్ –బీజాపూర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... సుప్రీంకోర్టులో కేస్ పెండింగ్లో ఉండగా సోదాల పేరుతో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం బిజెపి ప్రభుత్వం కక్షపూరిత చర్య అన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని కొన్ని అప్పిదాలతో పార్టీ ఓటమిపాలైంది అన్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా కేంద్ర ప్రభుత్వం ఈడిని పంపి అరెస్టు చేపించడం అన్యాయమన్నారు. కవితను శాసనసభ ఎన్నికలకు ముందు అరెస్టు చేయనిది పార్లమెంట్ ఎన్నికల మందు అరెస్టు చేయడం వెనుక బిజెపి రాజకీయ కుట్ర ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రామ మందిరాన్ని అడ్డం పెట్టుకొనీ రాజకీయం చేస్తుందన్నారు. రాముని పేరుతో బిజెపి పార్టీ రాజకీయం చేస్తుందన్నారు. రామ మందిర నిర్మాణానికి లక్ష 11వేల రూపాయలు విరాళం ఇచ్చామని కనీసం రాముని అక్షంతలు కూడా ఇవ్వలేరన్నారు. మునుముందు ఇందుకు తగిన ప్రతిఫలం బిజెపి పార్టీ అనుభవిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం వెంటనే కేసీఆర్ కుటుంబం పై కక్ష్యపూరితమైన వైఖరి విడనాడి కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, దేశమోల్ల ఆంజనేయులు,ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, చందు, దివాకర్ రెడ్డి, దండు సత్యం, కేసారం శ్రీనివాస్, శేరి రాజు, చందు, రాములు, తోట చంద్రశేఖర్, రామా గౌడ్, రాఘవేందర్ రెడ్డి, సత్యం, వెంకటయ్య, రఘు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నగరంలో మొదటి సారి ఆటిజంపై కార్యక్రమం

– అవగాహనకు 'ఆటిజం ఆరా' ప్రత్యేక కార్యక్రమం




**హైదరాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్(ఏఎస్డీ) ఉన్న వ్యక్తుల కోసం సేవలందించడానికి విశేషంగా కృషి చేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ 'మర్హామ్–రెసొనేటింగ్ రెసిలెన్స్' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోనే మొదటి సారిగా ప్రత్యేక కార్యక్రమం 'ఆటిజం ఆరా'ను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నబత్ లఖానీ మార్గ దర్శకత్వంలో నిర్వహించింది. సామాజికంగా అందరినీ కలుపుకు పోవడానికి విజ్ఞానం, సాంస్కృతిక ప్రదర్శనలతో రూపొందించబడిన ప్రత్యేక కార్యక్రమం 'ఆటిజం ఆరా'. శనివారం నగరంలోని బ్రహ్మ కుమారీస్ గ్లోబల్ పీస్ ఆడిటోరియం వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2–రోజుల జాతీయ సమావేశం 'ఆటిజం ఒడిస్సీ'లో భాగంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, లక్ష్మి మంచు, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ హాజరయ్యారు. అతిథుల్లో కామిని సరాఫ్, మంజు కళానిధి, అర్చన సురేష్, తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్, తెలంగాణ ప్రభుత్వ సీఎస్ఆర్ విభాగం, కోకర్మ వ్యవస్థాపకుడు తరుణ్ ఉన్నారు.

# పౌష్టికాహారంతో రక్తహీనత దూరం



(ప్రజా జ్యోతి మార్చ్16/ తలకొండపల్లి) ఐసిడిఎస్ సుప్రవేజర్ తిరుమల ఆమనగల్ ఐసి డీఎస్ ప్రాజెక్టు తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలో సెక్టార్ లోని మూడో అంగన్వాడి కేంద్రం నస్రీన్ బేగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పౌష్టికాహారం అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల హాజరయ్యారు అనంతరం తిరుమల మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిరుధాన్యాలు పౌష్టికాహారం ఏ మోతాదులో తీసుకోవడం వల్ల కలిగే లాభాలను మరియు విటమిన్స్ ఐరన్ మాత్రలు తప్పనిసరిగా వాడాలని వివరించారు ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ టీచర్లు వసంత లక్ష్మి ,భూషణమ్మ ,నస్రిన్ బేగం, ఆయాలు, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- ఎంఈఓ వెంకట్ రెడ్డి
- 5 పరీక్షా కేంద్రాలు, హాజరుకానున్న 888 మంది విద్యార్థులు



**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** రేపటి నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంఈఓ వెంకట్ రెడ్డి శనివారం పేర్కొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా కేటాయించబడిన వివిధ పరీక్షా కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. 5 ప్రైవేటు బడుల్లో, 15 ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించిన విద్యార్థులకు మండల వ్యాప్తంగా 5 పరీక్ష కేంద్రాలు కేటాయించామని స్పష్టం చేశారు. జడ్పిహెచ్ఎస్ నందివనపర్తి, జడ్పిహెచ్ఎస్ యాచారం, పుడమి హై స్కూల్ యాచారం, మోడల్ స్కూల్ గున్గల్, జోవియల్ హైస్కూల్ యాచారంలలో పరీక్ష కేంద్రాలు కేటాయించామని పేర్కొన్నారు. 5 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 888 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వీరిలో 716 మంది ప్రభుత్వ బడులకు చెందిన విద్యార్థులు కాగా, 172 మంది విద్యార్థులు ప్రైవేటు బడులకు చెందినవారు ఉన్నారని వివరించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులంతా ముందుగానే చేరుకోవాలని ఎలాంటి ఒత్తిడిలకు లోను కావొద్దని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఎంఈఓ సూచించారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభం



**మొయినాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలోని బకారం జాగీర్ గ్రామంలో కొట్రాస్ లో నుండి మాల నారాయణ ఇంటి వరకు అభివృద్ధి పనులలో భాగంగా నూతన సి.సి.రోడ్ పనులు శనివారం ఉదయం ప్రారంభించారు. మాజీ ఉప సర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ మడి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా సిసిరోడ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బకారం జాగీర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంది అనిల్ ముదిరాజ్, ముఖ్యనాయకులు తొండిపల్లి రాములు,కావాలి బుజంగం, వడ్డే అంజయ్య, బంది శేఖర్, కావాలి కిరణ్, ఎర్ర సదానందం, ఎలిగేపల్లి నాగరాజ్, ఎలిగేపల్లి మహేందర్, కొండకల్లా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారే ఆలోచన లేదు: ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి):** తాను పార్టీ మారే ఆలోచన లేదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఈ మధ్య సోషల్ మీడియాలో పార్టీ మారుతున్నట్లు వార్తలు వస్తున్నయని మీరు పార్టీ మారుతున్నారా అని విలేకరులు అడగగా... మీడియా వక్రీకరిస్తుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. రంజిత్ రెడ్డి తో నేను కలవలేదని ఆయనతోపాటు పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. ఆయన ప్రస్తుత చేవెళ్ల ఎంపీ అని నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగానే కలిసి ఉండొచ్చన్నారు. 2023-2024 సంవత్సరం పెండింగ్లో ఉన్న 3 కోట్ల సిడిపిఓ నిధుల మంజూరు కోసం సీఎంను కలిశానన్నారు. కలెక్టర్ సంతకం పెండింగ్ ఉండడంతో సంబంధిత శాఖ మంత్రి ని కూడా కలిశానన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తామని మీడియా దానిని వక్రీకరించకూడదన్నారు. రిపోర్టర్లు ఇస్తాను సారంగా వార్తలు రాయకూడదని తమ వివరణ కూడా తీసుకోవాలన్నారు. ఇప్పుడు నేను ఎవరిని విమర్శించి ఉద్దేశించి మాట్లాడుతున్న విషయం కాదని శంకర్పల్లి మండలం టంగటూరు గ్రామంలో విలేకరుల విషయంలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. బాధిత నీరటి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని నిందిత రిపోర్టర్లను కఠినంగా శిక్షించాలి అన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు పేద ప్రజలకు వరం

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వెదిరే సికిందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే ప్రజా సంక్షేమం కోసం 100 రోజులలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీలు పేద ప్రజలకు ఓ వరం అని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెదిరే సికిందర్ రెడ్డి అన్నారు. మంచాల కేంద్రంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెదిరే సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నాయకుల సమావేశంలో మండల ప్రెసిడెంట్ ఏర్పుల సురేష్ ఇతరులకు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు రాజీవ్ గాంధీ ఆరోగ్య భీమా అమలు చేసిందని, 37 వేల ఉద్యోగాలతో నిరుద్యోగులు జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. ప్రతి ఇంటికి రూ. 500 గ్యాస్ కనెక్షన్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పేదవారి ఇళ్లల్లో వెలుగులు నింపిందని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రకటించడంతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు రావుల నాగరాజ్, మండల ప్రధాన కార్యదర్శి బుడిగల పరమేష్, యు-వజన కాంగ్రెస్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**నందిగామ, మార్చి 16 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రంలోని ఉన్నత శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అధికారులు ఉపాధ్యాయులుగా మరి తోటి విద్యార్థులు పాఠాలు బోధించారు. అనంతరం జరిగిన సమావేశంలో కరస్పాండెంట్ శ్రీరామ్ రెడ్డి బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మిని, ప్రజ్ఞ, స్నేహ, ఉషశ్రీ, పూర్ణిమ, ప్రసన్న, మానస, మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన

- కల్వకుర్తి నియోజకవర్గ ఆమనగల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- కోర్టు తీర్పు వెలువడక ముందే కవితని అక్రమంగా అరెస్టు
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి



**ఆమనగల్ ప్రతినిధి మార్చి 16 ప్రజా జ్యోతి** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి ఇంట్లోకి చొరబడి ఇలాంటి అనుమతులు లేకుండా ఈడి మరియు ఐటీ దాడులను జరపడం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసనను, ధర్నాలను చేపట్టడం జరిగింది. ఈరోజు సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత గారి పిటిషన్ ఉండగానే కోర్టు తుదితీర్పు వెలబడక ముందే బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని అణచివేయాలని పార్లమెంట్ ఎన్నికల ముందు అడ్డదారిలో ఎమ్మెల్సీ కవిత గారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తల్ మండల కేంద్రం , ఆమనగల్ మున్సిపాలిటీ మరియు మండల కేంద్రం ,కల్వకుర్తి మున్సిపాలిటీ మరియు మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి, కేంద్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి జెడ్పిటిసి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, కడ్తాల్ జెడ్పిటిసి దశరత్ నాయక్, ఆమన్ గల్ జడ్పిటిసి అనురాధ పత్యానాయక్ , మైనార్టీస్ నాయకులు సయ్యద్ ఖలీల్ మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జన్ను,గంప వెంకటేష్, మాజీ జడ్పిటిసి నరసింహ,గోవర్ధన్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు భారత జాగృతి నాయకులు పావని, దారమోని గణేష్, నాగిల్ల జగన్.గుత్తి బాలస్వామి.వెంకటేష్ .జంతుక కిరణ్ .వడ్డేమాన్ శివ.మంజుల,ఎంపీటీసీలు మరియు పార్టీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రణాళికాబద్ధంగా చదవడం వల్లే ఎంచుకున్న లక్ష్యాలకు చేరువ

– కొత్తపల్లి యువజన సంఘం నాయకులు కే విప్లవ్, శివ

– పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత



**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి జడ్పీ హైస్కూల్లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు కొత్తపల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ నాయకులు కే విప్లవ కుమార్, పి శివ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు విప్లవ్, శివ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవడం వల్లే ఎంచుకున్న విజయాలకు చేరువ అవుతారని ఈ క్రమంలో పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళన భయాన్ని వీడి బాధ్యతగా పరీక్షలు రాయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకి, గ్రామానికి, తల్లిదండ్రులకు వన్నె తేవాలని విద్యార్థులను కోరారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

– ఎంపీడీఓ నరేందర్ రెడ్డి



**యాచారం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** స్థానిక యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీ, బృహత్ పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి కేంద్రం ఇతర పనుల్ని శనివారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో హాజరయ్యే చిన్నారులతోపాటు, గర్భిణులకు అందజేసే పౌష్టికాహార విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. నర్సరీ, బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయని వేసవి దృష్ట్యా మొక్కల మరింత ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూనే సంరక్షించాలని సూచించారు. మంచినీటి సరఫరా మరమ్మతులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఎండాకాలంలో ప్రజలకి మంచినీటి ఎద్దడి లేకుండా మంచినీటి సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

# ప్రయాణికులకు వాటర్ సరఫరా





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి16** మండల కేంద్రమైన బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచితంగా వాటర్ తాగునీరు సరఫరా ఏర్పాటు చేశారు. కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన శ్రీధర్ తనవంతు సహాయంగా వేసవికాలం దృశ్య శనివారం బస్టాండ్లో మినరల్ వాటర్ తాగునీటిని ఏర్పాటు చేశాడు. ఈ ప్లాంట్ ను మెదక్ ఆర్టీసీ డిఎం సుధా మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వేసవి కాలంలో ఎంతోమంది ప్రయాణికులు తాగునీటి కోసం అల్లాడుతున్న సమయంలో తన వంతు సహాయంగా ప్రయాణికుల కోసం మినరల్ వాటర్ ను అందించటం అభినందించే విషయమని డిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ నాయకులు రాజు, మహేష్ నాయక్, రాఘవేందర్, ఆర్టీసీ కండక్టర్ శ్రీను తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 16** మండల పరిధిలోని వెల్మకన్య గ్రామపంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో భాగంగా సిసి రోడ్ల నిమిత్తం 15 లక్షల రూపాయలు మంజూరు కావడంతో శనివారం రోజున గ్రామంలోని మెట్టు రాములు ఇంటి నుండి కర్ణం బాగులు ఇంటి వరకు కర్రోల్ల మనోహర్ నుండి పోచయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయుటకు మాజీ సర్పంచ్ రాజేందర్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యాలు, కారోబార్ కైల నాగభూషణం, వనమాల రాములు, మాణిక్య అశోక్, రవి సాగర్, కర్ణం భాగులు, ఖాజీపేట రాకేష్, గొల్ల బాల్ లింగం, నాగేష్, శ్రీదర్, సత్యనారాయణ, అవుసుల మల్లేశం, కృష్ణ చారి , వెంకయ్య, భూమయ్య, బాగులు, వడ్ల నారాయణ, విఠలయ్య, విఠల్, ఖాజీపేట కిషన్, సురేష్, కర్రోల మల్లేశం, యాదయ్య, గొల్ల సతీశ్, నర్సింలు, ,కృష్ణ, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

– ఎన్నికల వ్యయ వివరాలను పకడ్బందిగా నమోదు చేయాలి

– అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

– నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

– ప్రతి రాజకీయ పార్టీ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఒక వ్యయాన్ని నమోదు చేయాలి

– ఎన్నికల వ్యయ వివరాలు నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన లపై

తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి






**ప్రతినిధి మెదక్, ప్రజాజ్యోతి,మార్చి -16** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై తీసుకోవాల్సిన చర్యలపై ఏ ఆర్ ఓ లు ఏ ఈ ఆర్ వో లు ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, లతో సమీక్షించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం మనమంతా భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉ ంటుందని, మనం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, మన పారదర్శకత ప్రతి అంశంలో స్పష్టంగా కనిపించాలన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణిను గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సి-విజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విధుల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్ బృందాలు నగదు ,ఇతర ఆభరణాలు సీజ్ చేసీనప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించ వద్దని సూచించారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. వీడియో సర్వేలెన్సు బృందాలు ,వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు ఎన్నికల నేపథ్యంలో జరిగే ప్రతి రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు , భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని అన్నారు. అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉ ంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఎట్టి పరిస్థితుల్లోని ఎన్నికల విధుల్లో అలసత్వం వహించ రాదని ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల వారి చేపట్టే విధుల వివరాలు గురించి తెలియజేశారు మెదక్ ఏ ఆర్ ఓ గా ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఏ ఆర్ ఓ గా, జగదీశ్వర్ రెడ్డి ఆర్డిఓ , ఈవీఎం మేనేజ్మెంట్ మోడల్ ఆఫీసర్గా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ ) నోడల్ ఆఫీసర్ గా జడ్పీ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్గా జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీని నియమించారు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్గా తూప్రాన్ ఆర్డీవో ఎం జై చంద్రారెడ్డి, బ్యాలెట్ పేపర్ పోస్టర్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్గా సి హెచ్ శ్రీనివాసరావు, కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ ఆఫీసర్ గా డిఎం సివిల్ సప్లై హరికృష్ణ ఉంటారని, శాంతి భద్రతల పరిరక్షణ నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ ఎస్పీ మెదక్ %నా%.మహేందర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధా కిషన్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా డి గోపాల్ డి ఎస్. సి డి ఓ సైబర్ సెక్యూరిటీ అండ్, ఐ.టి నోడల్ ఆఫీసర్గా ఏడి మత్స్య శాఖ అధికారి నరసింహారావు వ్యవహరిస్తారని %నాజవవజూ% పిడబ్ల్యుడి నోడల్ ఆఫీసర్గా జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ ఉ ంటారని, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్గా జిల్లా ఆడిట్ అధికారి జి రాకేష్ ఉ ంటారని, నోడల్ ఆఫీసర్ ఫర్ మీడియా, కే రామచంద్ర రాజు, డి పి ఆర్ ఓ వ్యవహరిస్తారని, ఎలక్ట్రో రోల్ రోల్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఓటర్ హెల్ప్ లైన్ 1950 నోడల్ ఆఫీసర్గా జిల్లా వ్యవసాయ అధికారి ఎం గోవింద్ ఉంటారని, అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్గా జిల్లా పౌరసరఫరాల అధికారి సిహెచ్ బ్రహ్మారావు, పోలింగ్ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన నోడల్ ఆఫీసర్ గా సర్దార్ సింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి విధులు నిర్వహిస్తారని అన్నారు. వీరందరూ ఎన్నికల ప్రవర్తన నియమాల్ని ఆచరిస్తూ పగడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్ ఏ ఆర్ ఓ లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రాచన్న స్వామి జాతర మహోత్సవములో

## హాజరై దర్శించుకున్న ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు



జహీరాబాద్, మార్చ్ 16( ప్రజా జ్యోతి న్యూస్ ) కోహిర్ మండలం బడంపేట గ్రామంలో శ్రీ రాచన్న స్వామి సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం జాతర మహోత్సవములో హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, న్యాల్కల్ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ ఝరాసంఘం ఆలయ చైర్మన్ లు వెంకటేశం, నర్సింహా గౌడ్, ఝరా సంఘం మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగన్న, మాజీ సర్పంచ్ లు రాజ్ శేకర్, జగ్దీశ్వర్, కిషన్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, నాయకులు మ్యాతరి ఆనంద్, ప్రభు పటేల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్టులను

## ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ కేంద్రమైన శనివారం నిర్వహించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి 65 నెంబర్ జాతీయ రహదారిపై బస్టాండ్ వరకు భారత జాతీయ అధ్యక్షురాలు బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ అరెస్టులను ఖండిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పక్షపాత వైఖరిని ఖండిస్తూ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, మహమ్మద్ తన్వీర్, పాల్గొన్నారు ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ఐటీ ఈడి సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రం లోని మూడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు శాంతి య-ుతంగా నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాయకులను కార్యకర్తలు పట్టణ పోలీస్ అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

### - చంటి క్రాంతి కిరణ్

అల్లాదుర్గం మార్చ్ 16 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మురళి వివాహ వేడుకలకు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరయ్యారు. మండల పరిధిలోని ముస్లాపూర్ ఎంజీఆర్ గార్డెన్ లో జరిగిన ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై మురళి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు,చిల్వేర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ గౌడ్ గ్రామ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,నారాయణ రెడ్డి, చోటే మియా,చంద్రప్ప బాల్ రాజు రవీందర్,సాయిలు పోతురాజు శంకరయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనలో విద్యార్థులు ముందుండాలి

### - సామాజిక సేవకులు యువజన నాయకులు సిద్ధారెడ్డి



నారాయణ్ ఖేడ్ మార్చ్ 16(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సామాజిక సేవకులు యువజన నాయకులు సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులే లక్ష్యంగా నిరంతరం విద్యాభ్యాసం చేస్తూ తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం పరితపిస్తూ ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సామాజిక సేవకులు యువజన నాయకులు సిద్ధారెడ్డి అన్నారు. శనివారం నాడు ర్యాకల్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని మరియు విద్యాసామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని,హా వారు సూచించిన మార్గంలో నడుస్తూ జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుహొరత్త సార్ మాట్లాడుతూ సిద్ధారెడ్డి సేవాభావంతోహా రక్తదానం చేస్తూ విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు.హా మా పాఠశాల ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ ఆచార్యులు నిరంతరం విద్యార్థులకు కావలసిన సామాగ్రిని దాతల ద్వారా అందించడం మా పాఠశాల అదృష్టం అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, లక్ష్మణ్ సామాజిక కార్యకర్తలు రామకృష్ణ సుధాకర్‌హొతదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మూడో సారి అధికారం బీజేపీదే

### - లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగిద్దాం
### - పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు
### - జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్



జహీరాబాద్, మార్చ్ 16( ప్రజా జ్యోతి న్యూస్ ) దేశంలో బీజేపీ మూడో సారి అధికారం లోకి రాబోతుందని జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిరోజు దేశంలో ఏదో ఒక ప్రాంతం నుంచి సమాజం కోసం పని చేసేవారు. బీజేపీలో చేరు తున్నారని ఎంపీ పేర్కొన్నారు. నారాయణఖేడ్ లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయమే లక్ష్యంగా పార్టీ విజయం కోసం విస్తృతమైన కృషి చేస్తున్న క్రియాశీల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తోందని, తెలంగాణ లో కూడా బీజేపీ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ పదేళ్లలో పేదరిక నిర్మూలన కు విశేషంగా కృషి చేశారని తెలిపారు. పేదలకు ఇండ్లు, గ్యాస్, నీళ్లు, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులు కల్పించిన ఘనత మోదీ కే దక్కిందని స్పష్టం చేశారు. దేశ ఖ్యాతి, వికసిత భారత్ లక్ష్యాన్ని, పేదరిక నిర్మూలన కోసం మోదీ చేస్తున్న పనిని చూసి బీజేపీ లో చేరానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఇంఛార్జి, ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి, అభిషేక్ పాటిల్, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ పాల్ రెడ్డి, అధికార ప్రతినిధి సంగాప్పా, జిల్లా బీజేపీ అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణతార, బీజేపీ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు అభిమానులు శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

### అసంఘటిత కార్మికుల సమస్యలు

## పరిష్కారం చేయాలి: ఏఐటీయూసీ డిమాండ్

### - నారాయణఖేడ్‌లో ఏఐటీయుసి కార్యాలయం ప్రారంభం







నారాయణ్ ఖేడ్ మార్చ్ 16(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ పట్టణంలోని సువర్ణ థియేటర్ పక్కన శనివారం నాడు నూతన ఏఐటియుసి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జిల్లాలోద్దీన్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న ఏఐటియుసిని ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కార్మికుల పక్షాన ఇప్పటికే అనేక పోరాటాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు.కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీసం 26 వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,వేతనాలు పెంచాలని వారికి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికుల పక్షాన ప్రత్యేక చట్టం తీసుకొచ్చి వారి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఆనంద్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మెహబూబ్, నారాయణఖేడ్ ఏఐటియుసి నాయకులు చిరంజీవి,లక్ష్మయ్య,శ్రీను,పండరి, కాశీనాథ్,తుకారం మరియు కార్మికులు, శోభన్,లక్కీ,బేబీ,రాజు, అశోక్,ఇసాక్,సంజీవ్,కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టు హేయమైన చర్య



జగదేవపూర్, మార్చి 16(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ కవిత ఈడి అధికారులు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు, ఎంపీటీసీ కవితా శ్రీనివాస్ రెడ్డి ఖండించారు. శనివారం ఆమె జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఈడి అధికారులు ఎమ్మెల్సీ కవిత అరెస్ట చేయడం అ ప్రజాస్వామ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి అరెస్టులు కేసులు కొత్తేమి కావని ఉద్యమము నుండి వచ్చిన పార్టీ బి ఆర్ ఎస్ అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవితని వెంటనే విడుదల చేయాలని కోరారు. కవితకు ఉండగా బిఆర్ఎస్ మహిళా విభాగం ఉంటుందని ఆందోళన నిరసన కార్యక్రమాలకు సిద్ధమని పేర్కొన్నారు.

### పే స్కేలు పెండింగ్లో ఉన్న జీతాల సమస్యలు

## పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కలిసిన ఈజీఎస్ ఉద్యోగులు



**శివంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట,నర్సాపూర్ మండలాల ఈజీఎస్ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో గురువారం నాడు కలిశారు. పే స్కేలు పెండింగ్ లో ఉన్న జీతాల సమస్యలు పరిష్కరించాలని ఈజీఎస్ ఏపీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజిరెడ్డి.శివ్వంపేట ఈజీఎస్ సివోల సంఘం నాయకుడు గిరి గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఆయన స్పందించి త్వరలో మీ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడని వారు అన్నారు.

## కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**నంగునూరు ప్రజాజ్యోతి:** కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నంగునూరు మండల కురుమ సంఘం నాయకులు బెదురు నర్సింలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ కులాలకు చెందిన కార్పొరేషన్ లో యాదవ కురుమ కులాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యడాన్ని వ్యతిరేకించారు. యాదవులు బిసిడి కురుమలు బిసిబి కేటగిరీలకు చెందినవారు కులాలను కలిసి కార్పోరేషన్ చేయడం వల్ల కురుమలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు.

## జగదేవపూర్ ఎంపిడిఓగా యాదగిరి



**జగదేవపూర్, మార్చి 16(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండల నూతన ఎంపీడీవో గా శనివారం యాదగిరి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ ఎంపీడీవో గావిధులు నిర్వహించిన ఎంపీడీవో పట్టాభి రామారావు బదిలీపై నాగర్ కర్నూల్ కి వెళ్లగా, యాదాద్రి జిల్లా ఆత్మకూరు మండలం ఎంపీడీవో గా పని చేస్తున్న యాదగిరి బదిలీపై జగదేవపూర్ వచ్చారు. శనివారం బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు గ్రామ కార్యదర్శులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస వర్మ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ రోడ్ షో సక్సెస్..

– ఈటల భారీ విజయం ఖాయం: మేకల మోహన్ యాదవ్, బీజేపీ సీనియర్ నేత



**మౌలాలి, మార్చి 16, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి లో శుక్రవారం జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో కు ఊహించని విధంగా విజయవంతం కావడంతో నాయకులు, కార్యకర్తల లో ఎనలేని ఆనందం వెల్లువెత్తుతుంది. సాక్షా త్తు మోదీ మల్కాజిగిరి సభ విజయవంతం గురించి మాట్లాడటంతో మల్కాజిగిరిలో నాయ కులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం వెల్లి విరిసింది. మౌలాలి, ఆనంద్ బాగ్,నేరేడ్ మెట్, వినాయక్ నగర్, మల్కా జిగిరి డివిజన్ ల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు, ప్రధాని నరేంద్ర మోదీని చూడ టానికి తరలి రావటం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. తమ అభిమాన నాయకుడు మోదీని చూసి... "భారత్ మాతా కీ జై., జై శ్రీ రాం అంటూ బిగ్గరగా నినాదా లు చేస్తూ తమ అభిమా నాన్ని చాటుకుని ఘన స్వాగతం పలికారు. మౌలాలి నుంచి తమ అనుచరులతో తరలి వెళ్లిన బీజేపీ సీనియర్ నాయకులు మేకల మోహా న్ యాదవ్, మడి పడిగ జగధీశ్ గౌడ్ రోడ్ షో సూపర్ సక్సస్ కావడంతో ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను కలిసి అలింగనం చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. మల్కాజిగిరిలో ఈ దఫా ఈటల భారీ మెజారిటీతో గెలవ బోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ సభను విజయ వంతం చేసినందుకుఈ సందర్భంగా ఈటల రాజేందర్ మల్కాజిగిరి ప్రజలకు, కార్యకర్తలకు, తన అనుచరులకు నమ స్కరించి హృదయ పూర్వ క కృతజ్ఞతలు తెలిపారు.

## దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం



**తొగుట మార్చ్16 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలు ను తమ స్వార్థానికి వాడుకుంటూ దుర్వినియోగం చేస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎమ్మెల్సీ కవిత అరెస్టు ను నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు తొగుటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ను ఈడీ అరెస్టు చేయడం రాజకీయ కుట్రలో భాగమేనన్నారు..చోటే బాయ్ బడే బాయ్ లు కలిసి తెలంగాణ లో బీఆర్ఎస్ పై కుట్రలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు, జైళ్లు కొత్త కావని, ప్రజా బలంతో ధైర్యంగా ఎదుర్కుంటామన్నారు. నిస్వార్థంగా పని చేయాల్సిన కేంద్ర దర్యాప్తు సంస్థ లకు కేవలం ప్రతిపక్ష నాయకులే కనిపిస్తున్నారా, బీజేపీ నాయకులంతా తులసి మొక్కలా అని ఆయన ప్రశ్నించారు.. గతంలో ఇతర పార్టీలలో ఉన్న సునేందు అధికారి, నారాయణ రాణే, జ్యోతిరాధిత్య సిందియా, సీఎం రమేష్, హిమంత బిశ్వశర్మ, ముకుల్ రాయ్, సుజనాచౌదరి లపై అక్రమ కేసులు పెట్టారని, బీజేపీ లోకి వెళ్ళగానే కేసులు మాపీ చేశారన్నారు..ట్రాన్సిల్ వారెంట్ లేకుండా కవితను అరెస్ట్ చేయడం ఏంటిదని ఆయన ప్రశ్నించారు. కవితకు బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు..తెలంగాణ సమాజంలో కేసీఆర్ అధికారంలో లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని, వొచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని తెలుసుకొని అరెస్టు కుట్రలు చేశారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ సమాజం నుండి బీఆర్ఎస్ పార్టీని విడదీయలేరన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, నాయకులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, సుతారి రమేశ్, బోధనం కనకయ్య, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మంగ నర్సింహులు, నందారం నరేందర్ గౌడ్, నంట పరమేశ్వర్ రెడ్డి, అనిల్, రాఘవులు, లక్ష్మారెడ్డి, శ్రీధర్, బోయిని శ్రీనివాస్, జనగామ సుభాష్ గౌడ్, కొల కనకయ్యగౌడ్, నందారం వెంకట్ గౌడ్, భాస్కర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, స్వామి రెడ్డి, కిషన్, మంగ యాదగిరి, స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, మంతురి రమేష్, ఈదుగాళ్ల పర్శరాములు, గణేష్, ప్రశాంత్, లింగం, రాంబాబు, ఎల్లా గౌడ్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కవిత అక్రమ అరెస్ అప్రజాస్వామికం: బీఆర్ ఎస్

– మల్కాజిగిరిలో పెద్ద ఎత్తున బీఆర్ ఎస్ ఆందోళన

– నిరసన కార్యక్రమంలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**మల్కాజిగిరి,మార్చి 16, (ప్రజాజ్యోతి):** భారత జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్ట్ అప్రజాస్వామిక మని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చి న పిలుపు మేరకు శనివారం మల్కాజిగిరిచౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నల్ల కండువాలు మెడలో వేసుకుని, రోడ్డుపై బైఠాయించి,ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసననుద్దేశించి మర్రి రాజ శేఖర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడు తూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి పక్షాలపై కక్ష పూరితంగా వ్యవహారి స్తుందని దుయ్యబట్టారు. కవిత అక్రమ అరెస్ట్ రాజ కీయ కుట్ర అని విమర్శిం చారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ ను తాము తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తన ఆధీనంలోని ఐటి, ఈడి, సిబిఐ లాంటి సంస్థలను ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయ కులపై ఉసి గొలిపి, రాజకీ యంగా అణచి వేస్తుందని వారు విమర్శించారు. కవిత పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్ర మాలను కొనసాగిస్తామ ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్లు మేకల సునీత రాము యాదవ్ , కొత్త పల్లి మీనా, శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఏ.కె. మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగధీశ్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి , రావుల అంజయ్య , జీకె.హన్మంతరావు,మేకల రాముయాదవ్, సయ్యద్ ఖలీల్, ఉపేందర్, మండ లి. చిన్నా యాదవ్, వైశాలి,ఇబ్రహ్మీం, సంతోష్ గుప్తా, రోలెక్స్ గణేష్, బా లచందర్ (చందూ), నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్

– ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా,సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి16** :పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.శనివారం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన సందర్భంగా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే క్రమంలో అనుమతులు పొందాలని తెలిపారు.సి.విజిల్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి తదనుగుణంగా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అకౌంట్స్, ఎస్.ఎస్. టి, వివిస్టి, విధిని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను సిద్ధం చేశామని ఆయన తెలిపారు. జిల్లాలో 4,78, 913 మంది ఓటర్లు ఉన్నారని,వారిలో 2,35,662 మంది పురుషులు, 2,43,248 మంది మహిళ ఓటర్లు,ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు.18 నుంచి 20 మధ్య వయస్సు కలిగిన యువ ఓటర్లు 17, 214 మంది ఉన్నారని, దివ్యాంగ ఓటర్లు 9497 మంది ఉన్నారని ఆయన వెల్లడించారు. జిల్లాలోని నారాయణపేట నియోజకవర్గంలో 270, మక్తల్ నియోజకవర్గంలో 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 324 లొకేషన్స్ ఉన్నాయన్నారు. 5125 మంది ఓటర్ల డేట్ ఆఫ్ బర్త్ వ్యత్యాసాలను విచారించి సరి చేయడం జరిగిందన్నారు.1288 మంది డబుల్ ఓటర్లను తొలగించామన్నారు.ఇక నుంచి ఓటరు జాబితాలో ఏ ఒక్క ఓటరును డిలీట్ చేయడం జరగదని, కానీ ఏప్రిల్ 29 వరకు కొత్త ఓటర్లను ఎడిట్ చేస్తామని అయన తెలిపారు. ఓటరు జాబితాను ఎంతో పారదర్శకంగా తయారు చేసినట్లు చెప్పారు.లోక్ సభ ఎన్నికలకు ఈ వి ఎం యంత్రాలను చెక్ చేసి సిద్దంగా ఉంచామన్నారు.అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈ వీ ఎం లను చెక్ చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చున్నారు. జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ,ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా ఉంటారని, నామినేషన్ పత్రాలను అక్కడే దాఖలు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడే దిశగా శాఖా పరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సరిహద్దులో 5 జిలాల్ పూర్, ఎక్లాస్ పూర్, కాను కుర్తి, కృష్ణా బ్రిడ్జి, చేగుంట అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. అక్రమ నగదు,లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలోని చెక్ పోస్టులలో 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచుతామని తెలిపారు.ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో డి. పి. ఆర్. ఓ. రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్‌నగర్‌లో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దాహనం



**మహమ్మద్ నగర్ మార్చి 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత ఈడి అరెస్టుకు నిరసనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను శనివారం బిఆర్ఎస్ నాయకులు దాహనం చేశారు. బిజెపికి వ్యతిరేకంగా నివాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడి అరెస్టు చేశారంటూ మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు. సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మాజీ సి బి సి చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి, అష్ఫల్, గోరుగంటి రాములు, నాయకులు మోతే రామా గౌడ్, దఫెదర్ విజయ్, మైత్రి సాయ గౌడ్, గజ్జల జీవన్, సాయిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

**పాల్వంచ ప్రజాజ్యోతి మార్చి 16** మండలం ఫరీద్ పేట్ గ్రామ శివారులోని శనివారం ఉదయం ఐదు గంటలకు లోట్టి వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు మాచారెడ్డి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి

**రాజంపేట్ మార్చి 16(ప్రజాజ్యోతి ):** రాజంపేట మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జడ్పీ డిప్యుటీ సీఈవో భాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే స్థానిక నర్సరీని సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 100 శాతం మొక్కలు బ్రతికే విధంగా చూసుకోవాలని,మొక్కలకు ప్రతిరోజు ఉదయం 8 గంటలలోపు అలాగే సాయంత్రం ఆరు గంటల తర్వాత నీళ్లు పట్టాల్సిందిగా సూచించారు. మండలంలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకంలో వందరోజులు పని కల్పించినవారికి పేమెంట్స్ త్వరగా అందించాలని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశం,ఏపీఓ వినోద్,సీనియర్ ఆసిటెంట్ సూర్య,టైపిస్ట్ వేణుగోపాల్,ఆపరేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆరెపల్లిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**రాజంపేట్ మార్చి 16(ప్రజాజ్యోతి):** రాజంపేట మండలంలోని ఆరెపల్లి గ్రామంలో శనివారం సుమారు పదిలక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సావుసాని యాదవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అంకం కృష్ణరావు, ఎంపీటీసీ నర్మాల రాజు, పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అంబేద్కర్ నూతన అధ్యక్షుడికి సన్మానం

– సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 16

కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా ఉప్పల వాయి గ్రామ మాజీ సర్పంచ్ కొత్తల్లో గంగారం ఎన్నికైన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. అట్టడుగు వర్గాల ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అభినంద నీయం అన్నారు. సన్మానించిన వారిలో సదాశివ నగర్ ఉమ్మడి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు రామారెడ్డి ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి రామారెడ్డి మండలం యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పట్టణ యూత్ కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా పోతులలింగారెడ్డి యాదవ రెడ్డి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ముందస్తుగా జాగ్రత్త

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి రైల్వే స్టేషన్లో నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు కు నిరసనగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కామారెడ్డి రైల్వే పోలీసులు రైల్వే స్టేషన్ లో శనివారం భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎ ఎస్సై సుధాకర్, రైల్వే స్టేషన్ మేనేజర్ సత్యం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయం పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

– ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి

– గ్రందపాలకుడు రాజలింగం



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మార్చ్ 16 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి శాఖ గ్రంథాలయానికి సుమారు 20వేల రూపాయల విలువగల పుస్తకాలను జిల్లా గ్రంథాలయ నుండి కార్యదర్శి బుగ్గారెడ్డి పంపిణీ చేసినట్టు తాడ్వాయి శాఖ గ్రంథ పాలకుడు రాజలింగం తెలిపారు. గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, గ్రూప్ ఫోర్,తో పాటు టెట్,డీఎస్సీ తదితర కాంపిటీషన్స్ ఎగ్జామ్స్ చెందిన పుస్తకాలు ఇందులో ఉన్నట్టు ఆయన తెలిపారు. నిరుద్యోగులైన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు ప్రిపేర్ కావాలని ఈ సందర్భంగా గ్రంథ పాలకులు రాజలింగం పిలుపునిచ్చారు.

# తాడ్వాయి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అఖిల్ రావు

**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మార్చ్ 16 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అఖిల్ రావు ను నియమించినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంబోతుల సంపత్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం అఖిల్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సంత్ సేవాలాల్ లంబాడి కార్పొరేషన్ ఏర్పాటు

# చేసినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 16** మండలంలోని గజ్యా నాయక్ తండ చౌరస్తాలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ కి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ లంబాడి కార్పొరేషన్ పెట్టినందుకు మా ఎస్టీ కమ్యూనిటీ తరపున సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ వెంటనే పేదల పార్టీ అన్నారు రానున్న ఎంపీ ఎలక్షన్లో మాచారెడ్డి మండలో భారీ మెజార్టీ ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చలపురం రాజిరెడ్డి గజ్యా నాయక్ తండా అధ్యక్షులు బన్సీ నాయక్ సీనియర్ నాయకులు అలీ బంజేపల్లి పార్టీ అధ్యక్షులు సంజీవ్ కాకుల గుట్ట తండా అధ్యక్షులు తిరుపతి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మోహన్ రవీందర్ నాయక్ నాయక్ ఘన్పూర్ గ్రామ అధ్యక్షుడు సతీష్ గణేష్ మాక్కల రవి ఆటో యూనియన్ వారు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహణ

– జిల్లా జడ్జి ఎస్ ఎన్ శ్రీదేవి




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం జిల్లా న్యాయస్థానం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్పర్సన్ ఎస్ ఎన్ శ్రీదేవి, సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి టి.నాగరాణి ఆధ్వర్యం లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇట్టి లోక్ అదాలత్ లో ప్రధాన న్యాయ మూర్తి ఎస్ ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో సివిల్ దావాలు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు అనగా కొన్ని విషయాలలో మినహాయింపులు ఇచ్చి రాజీపడదగిన క్రిమినల్ నేరాలలో ఇరుపక్షాల ఆమోదం మేరకు రాజీపద్ధతిన కేసుల పరిష్కరానికి చట్ట అనుమతులు ఉన్నాయని విశదీకరించారు మరియు ఇతర కేసు లను రాజి పద్ధతిన పరిష్కరించు కోవాలని తెలిపారు. ప్రీ లిటిగేషన్ కేసులు (పి ఎల్ సి ) అనగా రెగ్యులర్ కోర్ట్ కి రాని కేసులు కూడా పరిష్కరింబడతాయి అని తెలిపారు. చట్ట పరిజ్ఞానం ప్రజలందరికి తెలిసి ఉండాలి అన్నారు. యాక్సిస్ టూ జస్టిస్ ఫర్ ఆల్ అనే నినాదాన్ని తెలిపారు. ఈ లోక్ అదాలత్ గురించి ప్రజలలో అవగాహనా తేవాలి అని మీడియా వారిని ఆమె కోరారు. ఇట్టి లోక్ అదాలత్ లో చాల కేసులు పరిష్కరించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ , జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్, అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దీక్ష .పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాజగోపాల్ గౌడ్ మరియు ఇతరులు , ఏజిపి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్ గారు,న్యాయసేవ అధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ వి.చంద్రసేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు రైతులు అతలాకుతలం

– ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు

– వడగండ్ల వాన వందల ఎకరాల వరి పంట పై ప్రభావం

– రైతులకు మిగిలింది కంట తడి







**కామారెడ్డి జిల్లా రామారెడ్డి మార్చ్ 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో నిన్నటి వరకు దంచి కొట్టిన ఎండలు, ఎండిపోయిన పంటలు బీటలు గా మారిన వరి పైరు , అట్ట అడుగు అంటిన జలవనరులు, దీనికి తోడు లో వోల్టేజ్ సమస్య, వేసిన వరి పొలాలు ఆశించినంతగా పండకపోయినా, నీటి ఎద్దడిని తట్టుకుంటూ రాత్రి, పగలనకా పొలాల వద్ద ఉంటూ పంటలను పారిస్తూ, పెట్టిన పెట్టుబడి రాబట్టుకోవడానికి రైతు చేసిన శ్రమ నిర్వీర్యం అయ్యింది. వాతావరణం లోని మార్పులు వడగండ్ల వానలతో అతలాకుతలమైన రైతాంగం ఈదురు గాలులతో మామిడి చెట్లు నేలకోరిగాయి పంట నష్టం వాటిల్లింది. అంతేగాక వరి పైరు చిరు పోట్ట దశలో వడగండ్ల వానకు వరిపై నష్ట ప్రభావం మరింత తీవ్రతరం గా మారింది. పశుగ్రాసం గోజ గొడ్డు రైతుపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి అకాల వర్షాల వలన రైతులకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. అంతేగాక గత రబీ సీజన్లో అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం నష్టపరిహారంగా పెద్ద మొత్తంలో నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామని వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేసి న బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు గొప్ప గొప్పగా ప్రగాల్భాలు పలికారు. తక్షణమే ఆర్థిక సాయం అందించాలని సభా సమావేశాలలో చెప్పడం మటుకే కాలం చెల్లింది. ఇప్పటివరకు రైతులకు ఎలాంటి ప్రతిఫలం అందలేదు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతుల పక్షాన ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఆరు గ్యారెంటీల ప్రత్యేక కౌంటర్‌ను పరిశీలించిన జడ్పీటిసి



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 16 మార్చి (ప్రజా జ్యోతి)** . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలు కోసం దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను శనివారం జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో భాగంగా కొంతమంది లబ్ధిదారులకు కరెంట్ బిల్లు జీరో బిల్లు వచ్చి మరికొంతమందికి జీరో బిల్ రాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అందుకుగాను ఫోన్లో స్థానిక ఎలక్ట్రిసిటీ ఏడీఏ కిరణ్ చైతన్యతో మాట్లాడి పలు సూచనలు తెలియజేసినట్లు జడ్పిటిసి తెలిపారు. అదేవిధంగా గృహ జ్యోతి పథకంలో లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు సహకరించాలని వారికి సూచించినట్టు తెలిపారు. ఇక ముఖ్యంగా త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా సంబంధిత అధికారులు స్పందించి ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ ల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా ఆన్లైన్ పనులను పూర్తిచేయాలి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రయ్య గారి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, రాములు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కాఫీయింగ్ పేరిట మాందాపూర్ పాఠశాలను బదనాం చేయడం తగదు

– ఈ దుష్ప్రచారానికి కారణం ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** బిబిపేట మండలం మాందాపూర్ గ్రామంలో గల జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్షా కేంద్రం కొనసాగుతుంది .దీనిపై గత రెండు రోజులుగా కాచాపూర్ గ్రామ ప్రజలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా విద్యార్థుల నుంచి ఉ పాధ్యాయులు డబ్బులు తీసుకుంటున్నారని అలాగే మాందాపూర్ పరీక్ష కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందని సంబంధిత అధికారులకు తప్పుగా ఫిర్యాదు చేయడం జరిగింది. దీని వెనక కాచాపూర్ గ్రామంలోని కొంతమంది నాయకులు అలాగే గతంలో కాచాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై బిబిపెట్ మండలంకు వెళ్లిన ఒక ఉపాధ్యాయుడు ఉ న్నారు. దీనిని మాందాపూర్ గ్రామ ప్రజలు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడం పద్ధతి కాదని మాందాపూర్ గ్రామ ప్రజలు కాచాపూర్ గ్రామ ప్రజలను హెచ్చరించారు. కాచాపూర్ గ్రామం నుండి మాందాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు దాదాపు 50 విద్యార్థిని విద్యార్థులు మాందాపూర్ పాఠశాలలో చదువుకుంటున్నారు. దీనివల్ల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. కావున తక్షణమే ఈ దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఈ దుష్ప్రచారం మానివేసుకోవాల్సిందిగా మాందాపూర్ గ్రామ ప్రజలు అలాగే తల్లిదండ్రులు కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులతో సమావేశమైన జుక్కల్ ఎమ్మెల్యే

– తోట లక్ష్మీకాంతా రావు



**నిజాంసాగర్ మార్చి 16 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మాగీ గ్రామంలో శనివారం జిఎస్ఆర్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కు పూలమాల వేసి శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కార్మికుడు లేకుండా ఈ వ్యవస్థ నడవదన్నారు. కార్మికుడు కష్టపడితేనే వ్యవస్థ ముందుకు వెళు తుందన్నారు. ఒక ఫ్యాక్టరీ లాభాల్లో నడవాలంటే అధికారులకు కష్టం వల్లనే సాధ్యమవుతుంది అన్నారు. కార్మికుడు కష్టపడి చేస్తేనే సంస్థను ముందుకు వెళు తుందని అన్నారు.

## అక్రమ అరెస్టు కల్వకుంట్ల కవిత ను అరెస్టు చేయడం

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంకే ముజుబుద్దీన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిట్టు వేణుగోపాలరావు, లోయలుపల్లి నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్ కామారెడ్డి నియోజకవర్గంలోని నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

– జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

– ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలి

– ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు

– సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ సింధు శర్మ పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ కోరారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పార్టీ, ఎస్పీ సింధు శర్మ లతో కలిసి జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ..!**

భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉ ంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి. సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ..!**

భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర 5 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితను బేషరతుగా విడుదల చేయాలి

## – ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**ఎల్లారెడ్డి, మార్చి 16 (ప్రజా జ్యోతి)** ఢిల్లీ మద్యం కేసులో నిందితురాలిగా ఉన్న బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం సాయంత్రం 5.20 కు అరెస్ట్ చేసిన ఈడి (ఎన్ఫోర్స్ మెంట్) అధికారులు బేషరతుగా వెంటనే విడుదల చేయాలని, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణం వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర బిజేపి సర్కార్ 10 ఏళ్ల పాలనలో ఏ వర్గానికి ఎం చేశారో చెప్పాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కులం , మతం పేరుతో ఓటు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ వస్తున్నందున బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సిఎం కేసీఆర్ ను మానసికంగా కృంగదీసెందుకు 100 కోట్ల ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడి కవితతో పాటు 100 మందిని అరెస్ట్ చేయడం ఓటు బ్యాంకు రాజకీయమే అని అన్నారు. ప్రజలు కేంద్ర బిజేపి సర్కార్ ను నమ్మే స్థితిలో లేరని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ సర్కారు నిన్నటితో 100 రోజుల పాలన పూర్తి చేసుకుని, 6 గ్యారంటీల లో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసి మహిళలు పొట్లడుకునెల చేశారని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9 చెప్పినట్లు 2 లక్షల పంట రుణమాఫీ ఇంకా చేయలేదని, పెంచిన ఫించన్లు ఇవ్వలేదని ఆరోపించారు. బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత ను బేష రతుగా విడుదల చేసేంత వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తానని అన్నారు. ఆతర్వాత ప్రధాన రహదారిపై పిఎం మోడీ, సిఎం రేవంత్ రెడ్డి ల దిష్టి బొమ్మ దగ్ధం చేసి పిఎం,సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పీటిసి ఉషా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు జెలంధర్ రెడ్డి, ఆది మూలం సతీష్ కుమార్, సొసైటి ఛైర్మన్ లు ఏగుల నర్సింలు, పటేల్ సాయిలు, ఏఎంసి మాజీ చైర్మన్ కాశీ నారాయణ, మాజీ వైస్ చైర్మన్ నరహరి, కౌన్సిలర్ నీలకంఠం, ఎరుకల సాయిలు, బిఅర్ఎస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్, కపిల్ రెడ్డి, శ్రావణ్ కుమార్, పాల్దే నారాయణ, బర్కత్, కర్ణం అరవింద్ గౌడ్, రవీందర్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యానికి బలైన పాడి పశువులు





**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మార్చ్ 16 ( ప్రజా జ్యోతి):-** ప్రకృతి వైపరీత్యానికీ బలహైన పాడి పశువులు .. తాడ్వాయి మండలం బ్రహ్మజీ వాడి లో శనివారం రాత్రి కురిసిన రాళ్ల వానకు ఎర్రోళ్ల రమేష్ అనే రైతు కు సంబంధించిన రెండు ఆవులు, రెండు దుడ్డేలు రాళ్లవానకు ప్రమాదవశాత్తు మరణించాయని , మిగతా ఆవులకు గాయాలయ్యాయని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఎంతో కష్టపడి పశువులను మేపుకుంటే విధి ఇలా ఆడుకోవడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల విలువ దాదాపు లక్ష ఇరవై వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో వర్షానికి ఈదురుగాలులకు రాజిరెడ్డి అనే రైతు రేకుల షెడ్డు కూలి పశువులకు గాయాలయ్యాయి రైతు తెలిపారు.

## వాసర్ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్

# పక్వాడ్ కార్యక్రమం: ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ



**సిర్గాపూర్ మార్చ్ 16(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ అంగన్వాడీ 2,3 కేంద్రాలల్లో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ అభియాన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పిల్లలకు పౌష్టికమైన ఆహారాన్ని స్వీకరించలన్నారు. గర్భిణీ స్త్రీలు పోస్టిక ఆహారాన్ని స్వీకరించాలని, తద్వారా పుట్టే పిల్లలు ఆరోగ్యాంగా ఉంటారని అన్నారు. బాలింతలు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## చిన్నపోతంగల్ గ్రామ ప్రజల నీటి సమస్య తీర్చిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి)మార్చి 16** మండల కేంద్రంలోని చిన్న పోతంగల్ గ్రామం నందు గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బోర్ వేయాలని ఆదేశించారు. బోర్ వేయడం జరగగా పుష్కలంగా నీరు బయటకు రావడం జరిగింది. మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజలకు మంచి నీటి అందించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుట మార్చ్16 (ప్రజా జ్యోతి)బీ** దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ బిఅర్ఎస్ నాయకురాలు వద్దె భారతమ్మ కుమార్తె సునిత పెళ్లి అల్వాల లోని జయ విజయ ఫంక్షన్ హాల్లో జరిగింది. వివాహానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, సోలిపేట సతీష్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, తోట అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ అల్వాల రాజు, నాయకులు మహ్మద్, పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, పులిగారి గణేష్, ఈదుగళ్ల పర్శరాములు, పాత్కుల బాలేష్, జీడిపల్లి స్వామి, కుమార స్వామి ఉన్నారు.

# పొగాకు పంటలో మంచి లాభాలు

## – జిపిఐ సీనియర్ మేనేజర్ పునీత్



**చిన్నకోడూర్,మార్చి16 (ప్రజా జ్యోతి):** పొగాకు పంటలో రైతులు మంచి లాభాలు పొందవచ్చునని గాడ్ ఫ్రే ఫిలిప్స్ ఇండియా కంపెనీ జనరల్ మేనేజర్ పునిత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంటలు రైతులకు మంచి లాభాలు వస్తాయన్నారు. జిపిఇ కంపెనీ ద్వారా రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేస్తామన్నారు. రైతులతో ముందుగానే ఒప్పందం చేసుకున్న దాన్ని ప్రకారం కొనుగోలు జరుగుతుందరు మొదటి రకం క్వింటాలుకు 15 వేలు ఉంటుందన్నారు. తర్వాత రకము పట్టి ధర ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజశేఖర్, కంపెనీ సూపర్వైజర్ శ్రీరాములు, రాంబాబు ,ఫీల్డ్ అసిస్టెంట్లు కనకయ్య పరశురాములు రైతులు పాల్గొన్నారు.

# రాజంపేట మండలంలో భారీ వడగండ్ల వర్షం





**రాజంపేట మార్చి 16(ప్రజాజ్యోతి):** రాజంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాలలో శనివారం భారీ వర్షం కురిసింది. గ్రామాలలో అకాల వాడగండ్ల వర్షం తో రైతుల బతుకులో ఆగం చేసినది. చేతుకు వచ్చిన పంట వర్షం పాలైంది. రైతుకు కన్నీరు మాత్రమే మిగిల్చింది. గాలి వానతో పాటు రాళ్ళ వాన పంట పొలాలపై బీభత్సం సృష్టించినాయి. రోడ్డుకు ఇరువైపుల చెట్లు విరిగిపడడం,కరెంట్ పోలు వైర్లు విరిగిపోవడం, రేకులు కొట్టుకపోవడం, పశువులకు గాయాలవడం జరిగింది. ఇళ్లల్లోకి నీళ్లు చేరడంతో ప్రజలు నానా కష్టాలు పడ్డారు.